



# విజయభాను






విశాఖపట్నం, మంగళవారం 17-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 212 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# హోదా నిరసన



- స్వచ్ఛందంగా పాటించిన బంద్
- రోడ్డెక్కని ఆర్టీసీ బస్సులు..
- ప్రయాణీకులకు ఇక్కట్లు
  డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- మూతపడిన వ్యాపార, వాణిజ్య సముదాయాలు
- విద్యాసంస్థలకు సెలవు..
- పరీక్షలు వాయిదా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపు మేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగుతోంది. జనసేన, వైకాపా, వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీలు దీనికి మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొంటున్నాయి. వైకాపా అధినేత వైఎస్ జగన్ బంద్ సందర్భంగా తన పాదయాత్రకు విరామం ప్రకటించారు. బంద్ కారణంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు మూతపడ్డాయి.

నేడు జరగాల్సిన పాలిటెక్నిక్ పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం జరిగే పరీక్షలను వాయిదా వేశారు. చాలాచోట్ల వ్యాపారస్తులు స్వచ్ఛందంగానే తమ దుకాణాలను మూసివేశారు.

తెల్లవారుజామునే అఖిలపక్ష నేతలు బస్‌డిపోల వద్ద బైఠాయించడంతో ఆర్టీసీ బస్సులు డిపోలకే తరువాయి 7లో

## మక్కా మసీదు పేలుళ్ల కేసు
# కొట్టివేత

- పేలుళ్లలో 9మంది మృతి
- పోలీసు కాల్పుల్లో 9మంది మృతి
- 58 మందికి తీవ్ర గాయాలు
- 11 సంవత్సరాలు గడిన తర్వాత తీర్పు
- ఐదుగురు నిందితులు నిర్దోషులు
- దోషి అసీమానంద
- ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు తీర్పు




హైదరాబాద్: భాగ్యనగరంలో సంచలనం సృష్టించిన మక్కా మసీదు పేలుళ్ల కేసును నాంపల్లి న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఐదుగురు నిందితులను ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. నిందితులుగా ఉన్న దేవేందర్‌గుప్తా, లోకేశ్ శర్మ, స్వామి అసీమానంద, భరత్ భాయి, రాజేందర్‌చౌదరిపై అభియోగాలు నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

**తీర్పు కాపీ చూశాకే తదుపరి నిర్ణయం: ఎన్ఐఏ**

ఈ కేసుకు సంబంధించి న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమీక్షిస్తున్నట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపారు. తీర్పు కాపీ చూశాకే తదుపరి తరువాయి 2లో

# లక్ష్యాలు నిర్దేశించుకోండి

- మనల్ని మనమే శిక్షించుకోకూడదు
- బంద్‌తో రాష్ట్రానికి ఎంత నష్టమో ఆలోచించాలి
- అందరి భాగస్వామ్యంతో నీరు-ప్రగతి విజయవంతం
- టెలీ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



అమరావతి: ఒక్కరోజు బంద్ వల్ల రాష్ట్రానికి ఎంత నష్టమో విపక్షాలు ఆలోచించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. మనల్ని మనం శిక్షించుకోరాదని, మనకు అన్యాయం చేసిన వారిని శిక్షించాలని స్పష్టం చేశారు. నీరు-ప్రగతి, వ్యవసాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మన నిరసనలు కూడా రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉండాలని, అందుకే అరగంట సేపు నిరసనలో పాల్గొని.. అధికంగా మరో గంటసేపు పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖలో సామర్థ్యాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు.

నెలవారీ, త్రైమాసిక ప్రగతిని విశ్లేషించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు. రోజురోజుకు సామర్థ్యం మెరుగుపడాలని, వినూత్న ప్రణాళికలు రూపొందించి సమర్థంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సూక్ష్మ పోషకాల వినియోగం వల్ల వివిధ పంటల దిగుబడులు పెరిగాయని, అంతర్జాతీయంగా మేలైన పద్ధతులు అధ్యయనం చేయాలన్నారు. మేలైన విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయాలని సూచించారు. అందరి భాగస్వామ్యంతో జలసంరక్షణ, నీరు-ప్రగతి విజయవంతమైందని ముఖ్యమంత్రి హర్షించారు. కర్నూలులో భూగర్భజలాలు 6 మీటర్లు తరువాయి 2లో

## మానవ మృగాళ్లు..



వార్త 8లో..

## అవినీతి జరగలేదని నిరూపిస్తే..



వార్త 8లో..






# చంద్రబాబు అవినీతి కుంభకర్ణుడు

**ప్రత్యేక హోదా వచ్చే వరకూ పోరాటం ఆగదు .. బాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోవడం ఖాయం .. వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద్వంద వైఖరితో ప్రత్యేక హోదా రాదని వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. చంద్రబాబును బకాసురుడితో పోల్చవచ్చు అంటూ విమర్శించారు. రాష్ట్రానికి సంజీవని అయిన ప్రత్యేక హోదా వచ్చేంత వరకూ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. స్వప్రయోజనాల కోసం ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తును తాకట్టుపెట్టిన చంద్రబాబు చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకుంటున్న చంద్రబాబు, అవినీతిలో కుంభకర్ణుడిని తలపిస్తున్నారంటూ మండిపడ్డారు. రాజ్యాంగాన్ని చంద్రబాబు అపహస్యం చేసే తీరు చూస్తే, ఇలాంటి ముఖ్యమంత్రి ఎందుకు పుట్టారని రాజ్యాంగ సృష్టికర్త అంబేడ్కర్ సైతం బాధపడేవారని విజయసాయిరెడ్డి విమర్శించారు. ప్రత్యేక హోదా ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందని, అది విజయవంతమైన బంద్‌లో కనిపించిందని అన్నారు. హోదా ఆంధ్రుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా సాధనకు బంద్‌లో పాల్గొన్న వామపక్షాలు, జనసేన, లోక్‌సత్తా, ప్రత్యేక హోదా సాధన సమితి నేతలకు విజయసాయిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



# సారిపిల్లిలో గ్యాంగ్ రేప్

**ఒక నిర్భయ...మొన్న ఉన్నావ్.. ఇప్పుడు రమణమ్మ పేరు ఏదైతేనేం బాధితులంతా ఒక్కటే! ఇది ఏ నాగరికతకు చిహ్నం...ఏ సంస్కృతికి.. ఫలస్పృతి. బుద్ధదేవుని భూమిలోపుట్టిన మన సమాజంలో తలవంచుకు వెళ్ళేపోవల్సిందేనా? ఇది ఎందరో కన్నతల్లుల ఆవేదన. విజయనగరం కూతవేటు దూరంలో ఒక అంగవైకల్యం ఉన్న బాలికపై సామూహిక అత్యాచారం. ఇది వినేందుకు జుగుప్సాకరంగా ఉన్నా..ఆ కుటుంబాన్ని ఓదార్చేందుకు ఏచట్టాలు ముందుకు రాలేవు.**




వియనగరం : జిల్లా కేంద్రానికి కూత వేటు దరంలో ఉన్న నెల్లిమర్ల మండలం సారిపిల్లి గ్రామ పొలిమేరల్లో ఆదివారం సాయంత్రం శరీరక వైకల్యం ఉన్నఒక బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. సంఘటన జరిగిన కొద్ది గంటల్లోనే పోలీసులు అప్రమత్తమై దర్యాప్తును ముమ్మరం చేశారు. వివరాలలోకి వెళ్తే....

విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలానికి చెందిన రమణమ్మ (16), విజయనగరంలో తమ బంధువులఇంటికి రావాలని విజయనగరం పూల్‌భాగ్ కాలనీ రావాలని సాయత్రం రేగలో ఆటో ఎక్కింది. సుమారు 5గంటల ప్రాంతంలో విజయనగరం కోట వద్దకు చేరుకుంది. అక్కడ తమ బంధువులు తన కోసం వస్తారని సుమారు గంటసేపు వేచి చూసింది. వారు రాకపోవడంతో మరో ఆటో ఎక్కి పూల్‌బాగ్ చేరుకోవాలని అనుకుంది. ఆటోలో తన ప్రక్కన ఇద్దరు ప్యాసింజర్లను డ్రైవర్ కూర్చోపెట్టాడు. తన గమ్యం స్థలం వచ్చినా ఆటో డ్రైవర్ అక్కడ ఆపకపోవటంతో ఆమె డ్రైవర్‌ను మందలిస్తూండగా ఆమె నోటిలో గుడ్డలు కుక్కి సమీపాన ఉన్న సారిపిల్లి గ్రామం దగ్గరలోని నిర్జీవ ప్రదేశానికి తీసుకెళ్ళాడు. అక్కడ ఆమెపై అత్యాచారం చేశారు. తదుపరి ఆమెకు అక్కడే ఒదిలి వెళ్ళిపోయారు. ఆ దారి వెంట వెళ్తున్న వాహనదారుడు ఆమెను చూసి అక్కడ నుండి విజయనగరం కూడలి వద్దకు దిగబెట్టాడు. తదుపరి ఆమె మరలా పూసపాటిరేగ వెళ్ళింది. ఇంటికి చేరగానే స్పృహతప్పిపడిపోయింది. విషయం తెలుసుకున్న బంధువులు వెంటనే అక్కడ ప్రాథిమిక ఆరోగ్యకేంద్రినికి తీసుకెళ్ళగా వారు విజయనగరం కేంద్ర ఆసుపత్రికి మెరుగైన వైద్యసేవలకే పంపించారు. ఆమె పరిస్థితి బాగులేకపోవటం వల్ల అత్యవసర విభాగానికి రిఫర్ చేశారు. ఈ కేసును విజయనగరం డిఎస్పీపి. ఏ.వి.రమణ దర్యాప్తు చేస్తున్నారు. నిందితులు పరారీలో ఉన్నాని తెలిపారు. ఆమె ఎస్సీ కులానికి చెందినదని అంచేత ఆ సెక్షన్‌లను కూడా నిందితులపై పెడుతన్నామని తెలిపారు.

## ప్రత్యేక హెూదా కోసం జర్నలిస్టుల పోరు




విజయనగరం : ప్రత్యేక హెూదా సాధనకై అఖిలపక్షాలు రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చిన నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడబ్ల్యుజె) సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈనేపథ్యంలో సోమవారం కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ప్రత్యేక హెూదాను కోరుతూ జర్నలిస్టులంతా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు వి.మహాపాత్రో మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల మనోభావాలను కాపాడాలంటే కేంద్రం తక్షణమే ఆంధ్రరాష్ట్రానికి ప్రత్యేక హెూదాని కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టులంతా ప్రత్యేక హెూదా కోసం పోరాటాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఆంధ్రరాష్ట్రంలోని భావితరాల భవిష్యత్తును కాపాడాలంటే ప్రత్యేక హెూదా సాధనకోసం ప్రతిఒక్కరూ ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రత్యేక హెూదా సాధించేవరకు వివిధ రూపాల్లో జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.హరీష్‌కుమార్‌తో పాటు యూనియన్ నాయకులు సముద్రాల నాగరాజు, ఎంఎస్ఎన్ రాజు, కె.జె.శర్మ, పంచాది అప్పారావు, అశోక్, సన్నిబాబు, వై.ఎస్.పంతులు, ఎం.సీతారాం, వివిఎస్ఎన్ కుమార్, ఆర్.డి.పాత్రో, ఆర్.ఎస్.పాత్రోతో పాటు జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

విజయనగరం : దేశ వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు సభ్య సమాజాన్ని తల దించుకొనే విదంగా ఉన్నాయని, దేశానికి ఈ సంఘటనలు ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని ఎస్సీ,ఎస్టీల రక్షణకొరకు ఏర్పాటు చేసిన చట్టాలు మరింత కఠినతరం చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ రొంగలి పోతన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆదివారం పట్టణంలో పూసపాటిరేగకు చెందిన ఎస్సీ వికలాంగ మహిళ పాండ్రంకి రమణమ్మపై కొందరు యువకులు అత్యాచారం చేసిన ఘటనపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలుని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని ఆయన కోరారు. దేశ వ్యాప్తంగా గత కొంత కాలంగా దళితులపై జరుగుతున్న దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు, ఇతర సామాజిక వర్గానికి చెందిన బాలికలపై కొందరు అత్యాచారాలు చేసి హత్యలు చేయడం పెరిగి పోయాయని అర్ధరాత్రి స్త్రీ స్వేచ్ఛగా తిరగ గలగాలన్న మహాత్ముని ఆకాంక్షను పాలకులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గాంధీ, అంబేడ్కర్‌లకు మేమే వారసులమని చెప్పుకుంటున్న పాలకు ఇటువంటి అకృత్యాలను ఎందుకు అరికట్టలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు. మహిళలు, ఎస్సీ,ఎస్టీల రక్షణకొరకు చేసిన చట్టాలు నీరుగారిపోతున్నందున దోషులు తప్పించుకుంటున్నారని, బాదితులకు న్యాయం జరగడం లేదని ప్రభుత్వాలు చట్టాలను కఠినంగా అమలు చేసి దోషులను శిక్షించాలని పోతన్న డిమాండ్ చేశారు.

## చిన్న, మధ్యతరహా పత్రికలకు అక్రిడిటేషన్లు

**పూర్తిస్థాయిలో మంజూరు చేయాలి**




విజయనగరం : చిన్న, మధ్యతరహా పత్రికల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌సెల్‌లో అక్రిడిటేషన్ల మంజూరు విషయమై అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. జిల్లాలోని చిన్న, మధ్యతరహా పత్రికలపై కొందరు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో లేని నిబంధనలను ఇక్కడ అమలు చేయడం సరికాదన్నారు. నిబంధనలకు అనుగుణంగా చిన్నపత్రికలకు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. చిన్న, మధ్యతరహా పత్రికల జర్నలిస్టులు పెద్దపేపర్లతో పోటీపడి వార్తాసేకరణలో అనేక కష్టనష్టాలను అధిగమించి వార్తలు రాస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అక్రిడిటేషన్ వలన కేవలం బస్‌పాసు ఒక్కటిమాత్రమే వర్తిస్తుందని దీనిద్వారా మరే ఇతర రాయితీలు లేవన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు.

అక్రిడిటేషన్ల మంజూరులో చిన్నపత్రికలకు అన్యాయం జరిగితే తమ జేఏసీ ద్వారా పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు.

ఇప్పటికైనా అధికారులు గుర్తించి చిన్న, మధ్యతరహా పత్రికలకు అక్రిడిటేషన్ల మంజూరులో న్యాయం చేయాలని కోరారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చినవారిలో జేఏసీ కన్వీనర్ కె.జె.శర్మ, ప్రతినిధులు సముద్రాల నాగరాజు, వేదుల సత్యనారాయణ, వి.అశోక్, ఎంఎస్ఎన్ రాజులతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు చెందిన చిన్నపత్రికల విలేకరులు 98మంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణచర్యలు

**జిల్లా ఎస్పీ జి. పాలరాజు**



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను నిర్వహించారు. ఈ వ్యధ విభాగానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 14 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు. సీతానగరం మండలం చినబోగిలికి చెందిన తిరుపతి రావు ఫిర్యాదు చేస్తూ తాను 1990లో చుక్క సూర్యనారాయణ అనే వ్యక్తి నుండి ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసినట్లు, సదరు స్థలంలో నేడు తాటి కమ్మలతో షెడ్ వేసేందుకు ప్రయత్నిస్తుండగా సూర్యనారాయణ అన్నదమ్ములు వచ్చి అడ్డుకున్నట్లు, సదరు స్థలాన్ని విడిచిపెట్టకపోతే చంపుతామని బెదిరిస్తున్నట్లు, న్యాయం చేయమని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ పూర్తిస్థాయి విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా బొబ్బిలి డిఎస్పీని ఆదేశించారు. విజయనగరం పట్టణానికి చెందిన రూపవతి ఫిర్యాదు చేస్తూ తనకు 2001లో మరడాంకు చెందిన రామారావుతో వివాహం అయినట్లు, తన భర్త వేరే ఆమెను వివాహం చేసుకున్నట్లు, తన బాగోగులు సరిగ్గా చూడకపోవడంతో ఈ విషయమై మహిళా పిఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు, తన న్యాయం చేయాల్సింగా కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ ముందు ఇరువురిని హాజరుపర్చి, ఫిర్యాదికి న్యాయం జరిగే విధంగా చూడాలని మహిళా పిఎస్ డిఎస్పీని ఆదేశించారు.

## మీకోసం కార్యక్రమానికి 45 దరఖాస్తులు

విజయనగరం : జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి 45 వినతులు వచ్చాయి. జాయింట్ కలెక్టర్-2 కె.నాగేశ్వరరావు వివిధ మండలాల నుండి వచ్చిన ప లు సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. వృద్ధాప్య పించన్లు, వ్యక్తిగత సమస్యలు, రుణాల మంజూరు, ఇళ్లు మంజూరు, తాగునీటి సమస్య పరిష్కారం తదితర వాటికోసం వినతులు ఇచ్చారు. వీటిపై అధికారులు స్పందించి తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తాగునీటి సమస్య రాకుండా బోర్ల మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. మీకోసం కార్యక్రమంలో వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజ్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శ్రీలత, అనిత, పద్మావతి, డిఆర్‌డిఎ పిడి సుబ్బారావు, జిల్లా పరిషత్ సిఇఓ టి.వెంకటేశ్వరరావు, డ్వామా పిడి రాజగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## మక్కా మసీదు పేలుళ్ల కేసు కొట్టివేత

చర్యలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశాయి.

కేసు పూర్వాపరాలు ఇలా..

2007 మే 18న మధ్యాహ్నం 1.15 గంటల సమయంలో చార్మినార్ సమీపంలోని మక్కామసీదు ఆవరణలోగల వజూఖానా వద్ద ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్(ఐఈడీ) బాంబు పేలడంతో తొమ్మిది మంది మరణించగా.. 58 మంది గాయపడ్డారు. అక్కడికి సమీపంలోనే పేలని మరో ఐఈడీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన సమయంలో మసీదులో ప్రార్థనలు జరుగుతుండటంతో సుమారు అయిదువేల మందికి పైగా ఉన్నారు. పేలుడు అనంతరం జరిగిన అల్లర్లను అణిచివేసేందుకు పోలీసులు జరిపిన కాల్పుల్లో మరో 9 మంది మృతిచెందారు. ఈ ఘటనలపై తొలుత హుస్సేనీ ఆలం ఠాణాలో కేసులు నమోదయ్యాయి. ఘటన తీవ్రత దృష్ట్యా కేసుల దర్యాప్తును సీబీఐ చేపట్టింది. అయితే ఉగ్రవాద దుశ్చర్య కావడంతో భారత హోంమంత్రిత్వ శాఖ కేసు దర్యాప్తు బాధ్యతను 2011 ఏప్రిల్ 4న జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ)కి అప్పగించింది. అప్పట్లో రెండు కేసుల్ని తిరిగి నమోదు చేసిన ఎన్ఐఏ మొత్తం పదిమంది నిందితుల్ని గుర్తించింది. సీబీఐ ఒకటి, ఎన్ఐఏ రెండు అభియోగపత్రాల్ని న్యాయస్థానంలో నమోదు చేశాయి. 2014 ఫిబ్రవరి 13న నిందితులపై అభియోగాలు నమోదయ్యాయి.

### అసీమానంద అరెస్టుతో కుట్రకోణం బహిర్గతం



ఈ కేసులో సీబీఐ తొలుత ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేసింది. 2010 జూన్ 17న రాజస్థాన్‌కు చెందిన దేవేంద్రగుప్తా అలియాస్ బాబీ, మధ్యప్రదేశ్‌కు చెందిన లోకేశ్ శర్మ అలియాస్ అజయ్ తివారిని అరెస్ట్ చేశారు. అదే ఏడాది నవంబరు 19న కీలక నిందితుడు నాబకుమార్ సర్కార్ అలియాస్ అసీమానంద పోలీసులకు చిక్కడంతో కుట్రకోణం వెలుగు చూసింది. గుజరాత్‌లోని డాంగ్ ప్రాంతానికి చెందిన అసీమానంద హరిద్వార్ అత్మాల్‌పూర్‌లోని పరమహంస ఆశ్రమంలో తలదాచుకున్నట్లు గుర్తించి అరెస్ట్ చేశారు. విచారణలో కీలక ఆధారాలు లభించాయి. దేశంలో ఒక వర్గం ప్రజల్ని లక్ష్యంగా చేసుకొని మరోవర్గం పేలుళ్లకు పాల్పడుతోందనే కారణంతో మక్కామసీదు పేలుడు ఘటనకు పాల్పడినట్లు వెల్లడైంది. మక్కామసీదు పేలుడు ఘటనతో ప్రమేయమున్న మరో ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. గుజరాత్ వల్సాద్‌కు చెందిన భారత్ మోహన్‌లాల్ రతేశ్వర్ అలియాస్ భారత్‌భాయి 2011 డిసెంబరు 3న, మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేందర్ చౌదరి అలియాస్ సముందర్ 2013 మార్చి 2న పోలీసులకు చిక్కారు. పేలుడు ఘటనలో ప్రమేయమున్న మధ్యప్రదేశ్ ఇండోర్‌కు చెందిన సందీప్ వి డాంగే అలియాస్ వాసుదేవ్, రామచంద్ర కల్సంగ్రా రాంజీ అలియాస్ ఓమ్‌జీ మాత్రం ఇంకా దొరకలేదు. మధ్యప్రదేశ్ దేవాస్‌కు చెందిన మరో నిందితుడు సునీల్‌జోషి పేలుడు జరిగిన ఏడాదే హత్యకు గురయ్యాడు.

## లక్ష్యాలు నిర్దేశించుకోండి

పెరగడం నీరు-ప్రగతి విజయమని చంద్రబాబు అన్నారు. భూగర్భజల మట్టం 21 మీటర్ల నుంచి 15 మీటర్లకు పెరిగిందని, ఈ ఏడాది జూన్ నుంచే రైతులకు సాగునీటిని అందించాలని అధికారులకు సూచించారు. సకాలంలో సేద్యం పనులు పూర్తిచేయాలని, రెయిన్ గన్స్ ముందస్తుగా సంసిద్ధం చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సేద్యం ప్రణాళికలు పటిష్టంగా అమలు చేయాలని, విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. సూక్ష్మ పోషకాలు రైతులకు ఉచితంగా అందజేయాలన్నారు. ఈ ఏడాది నరేగా లక్ష్యం 8వేల కోట్ల పైబడి చేరుకోవాలన్నారు. లేబర్ కాంపోనెంట్‌లో, వందరోజుల పనిలో ప్రకాశం జిల్లా ముందుందని గుర్తు చేశారు. విజయవాడ-గన్నవరం విమానాశ్రయం రహదారి సుందరీకరణను హర్షించారు. ఇదే తరహాలో గుంటూరు వరకు సుందరీకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

దీనిని నమూనాగా తీసుకుని అన్ని జిల్లాలలో రహదారుల సుందరీకరణ చేపట్టాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, ఎక్కడికక్కడ చలివేంద్రాలు నిర్వహించాలని, వడదెబ్బ నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

## రైల్వేజోన్ కోసం ఎంపీ రామ్మోహన్ నాయుడు దీక్ష



శ్రీకాకుళం: విభజన చట్టంలో పేర్కొన్న హామీల్లో ఒకటైన విశాఖకు రైల్వేజోన్ అంశంపై తెదేపా ఎంపీ రామ్మోహన్ నాయుడు దీక్ష చేపట్టారు. విశాఖకు రైల్వేజోన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ శ్రీకాకుళం రోడ్డు రైల్వేలైన్‌లోలో దీక్ష చేపట్టారు.

రేపు ఉదయం 7 గంటల వరకూ దీక్ష కొనసాగించనున్నారు.

## ఆర్యభట్ట మాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీ సత్య సాయి విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు



అన్నవరం: తూ.గో.జిల్లా స్థానిక శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు ఆర్యభట్ట మాథ్స్ ఒలింపియాడ్ మరియు సైన్స్ ఒలింపియాడ్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు.మాథ్స్ ఒలింపియాడ్ లో సందీప్(9వ తరగతి) రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు, యు.పూర్ణఅభిరామ్ (5వ తరగతి) రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు,ఎ.వినాష్ (6వ తరగతి) రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు,జి.సింధూశ్రీ (3వ తరగతి) రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు;సైన్స్ ఒలింపియాడ్ లో బి.సౌమ్య శ్రీలక్ష్మి (8వ తరగతి) రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు,పి.డి.శేష విహార్ చౌదరి(3వ తరగతి) రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు సాధించారు.వీరికి బహుమతి ప్రదానోత్సవం రాజమండ్రి రివర్ బే ఫంక్షన్ హాల్ లో జరిగింది.జె.యన్.టి.యు. ప్రిన్సిపాల్ శ్రీ కె.వి.యస్.జి.మురళీకృష్ణ మరియు ప్రముఖ సామాజిక వేత్త కాట్నం గంగాధర్ తిలక్ గారు వీరికి గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ మరియు బహుమతులు అందించి అభినందించారు. రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండంట్ జి.హరి ప్రసాద్, హెచ్.యమ్. పి.సూరిబాబు, డైరెక్టర్ రమేష్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు అభినందించారు.

# ఏపీ ప్రజల సహనాన్ని పరీక్షించొద్దు

మాజీ శాసనసభ్యుడు డా. రెహమాన్




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సహనశీలురని వారి సహనాన్ని పరీక్షించవద్దని మాజీ శాసనసభ్యుడు డాక్టర్ ఎస్ఎ రెహమాన్ బిజెపి నాయకులను హెచ్చరించారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి వేంకటేశ్వర స్వామి సాక్షిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని నరేంద్ర మోది తదితర పెద్దలు గుప్పించిన హామీలను నమ్మి రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు మీద నమ్మకంతో ఆనాడు ప్రజలు మిమ్ములను ఆదరించడం జరిగిందని, కాని నాలుగు సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ రాష్ట్రాన్ని అన్యాయం చేస్తున్న సంగతిని ప్రజలు గమనించి ఉన్నారని ఇదే రాష్ట్ర ప్రజలు సహనం కోల్పోతే వారి ఆగ్రహ జ్వాలలో కేంద్ర ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు లాంటి సమర్థత కలిగిన నాయకుడు లేడని పొగడ్తలతో ముంచెత్తిన బిజెపి శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజుకు నేడు చంద్రబాబును తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్రానికి ఎంతో మేలు చేశామని మోసపూరిత అబద్ధాలు చెపుతూ రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టాలని ప్రజలు అమాయకులు కారని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అన్యాయానికి గాను రాష్ట్రంలో మీ పార్టీకి డిపాజిట్లు లేకుండా గల్లంతయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన జోస్యం చెప్పారు. ఇప్పటికైనా విష్ణుకుమార్ రాజు కళ్లు తెరచమి మీ నాయకులతో పోరాడి రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని గుర్తించుకుని రాష్ట్రానికి న్యాయంగా చేయవలసిన బాధ్యత ప్రజాప్రతినిధిగా మీపైనా, మీ నాయకులపైనా ఉందని ఈ సందర్భంగా హితవు పలికారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు అన్నమరెడ్డి వాణి, మాజీ కార్పొరేటర్ వానపల్లి రవి కుమార్, మైనారిటీ నాయకులు చిన్న రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# 2018 చందనత్సవానికి ట్రాఫిక్ మళ్లింపు వివరాలు



సింహాచలంః సింహాచలం శ్రీ లక్ష్మీ నృసింహస్వామి వారి చందనోత్సవం సందర్భంగా నేటి సాయంత్రం 6 గంటల నుండి 18వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనములయొక్క పార్కింగ్ స్థలాలు, దారి మళ్ళింపు విషయాల గురించి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు, విశాఖపట్నం వారు ఈ కింది విధంగా తెలియజేయుచున్నారు.

కొండపైన పార్కింగ్ స్థలం తక్కువగా ఉన్నందున కేవలం పాస్‌లు ఉన్న వాహనములను మాత్రమే అనుసరిస్తారని తెలిపారు. నిర్ణీత స్థలములలో పార్కింగ్ ఉపయోగించుకుని ఉచిత బస్సులపైనే కొండపైకి చేరుకొనవలెనని తెలిపారు. దేవస్థానం వారు ఎక్కువగా ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు యాత్రికులు గమనించ ప్రార్థన. టౌను నుంచి వచ్చిన వాహనములు పాత గోశాల వద్ద ఆపి ఉచిత బస్సులలో కొండపైకి రావలసినదిగా మనవి. హనుమంతు వాక వైపు నుంచి వాహనాములు అడివివరం జంక్షన్ వద్ద గల పార్కింగ్ స్థలంలో పెట్టి దేవస్థానమునకు ఉచిత బస్సులలో చేరుకొనవలసినది తెలపడమైనదన్నారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన విఐపిలందరూ గాలిగోపురంవద్ద ఉంచవలెనని పేర్కొన్నారు. మామూలు పాస్‌లు ఉన్న వారు కొండపైన యాత్రినివాస్ వెనుకపక్కన గల ఖాళీ స్థలాన్ని పార్కింగ్ స్థలం కోసం ఉపయోగించుకోవచ్చునని తెలిపారు.

విధి నిర్వహణలో ఉన్న పోలీసు వారు, దేవస్థానం సిబ్బంది తొలిపావంచా వద్ద గల పార్కింగ్‌ను ఉపయోగించుకోవలెనని తెలిపారు. సింహాచలం కొండపైనగల గ్రామస్తులు వారి వారి గ్రామములలో తిరుగుటకు అనుమతి పొందిన పాసులు అధికారులకు చూపించవలసినదిగా తెలియజేశారు. పార్కింగ్ స్థలాన్ని దాటి ఆటోలను గ్రామములోనికి అనుమతించుట కుదరదు. భారీ వాహనములు సాయంత్రం 6 గంటల నుంచి అనుమతించబడవని పేర్కొన్నారు.

పైన పేర్కొన్న నిబంధనలన్నీ దైవ దర్శనము జరుగువరకు తప్పకపాటించి భక్తుల సౌకర్యార్థమై సహకరించవలసినదిగా సూచించారు. 18వ తేదీ అర్ధరాత్రి 12 గంటల తరువాత నుంచి ట్రాఫిక్ యదాతథంగా వాహనములు తిరగవచ్చునని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు, విశాఖపట్నం వారు తెలియజేశారు.

### ప్రత్యేక హోదా కోరుతూ

# ఏయూ. నిర్వహించిన వైకాపా స్టూడెంట్ యూనియన్



ఆంధ్ర విశ్వవిద్యాలయంః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలని కోరుతూ వై.యస్.ఆర్.సి.పి. మరియు వామపక్షాలు ఇచ్చిన పిలుపుమేరకు ఆంధ్రాయూనివర్శిటీలో వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం యూనివర్శిటీ బంద్ విజయవంతం అయినట్లు తెలిపారు. ముందుగా బంద్ ఆంధ్రాయూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆఫీసు, ఎగ్జామినేషన్ సెక్షన్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పూర్తిగా మూయించి తరువాత చివరిగా ఏ.యూ.లోని అన్ని విభాగాలను ఆఫీసులో, ఏ.యూ. ఎదుట, ఏ.యూ. ప్రధాన ద్వారం, గేట్లు మూసివేసి నిరసన తెలియజేయటం జరిగింది. అనంతరం వైకాపా ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత ఏపీ ఆర్థికంగా చిన్నాభిన్నమైనందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా ద్వారా మాత్రమే సాధ్యమని, హోదా వస్తే నిరుద్యోగ సమస్య తీరుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రజల మనోభావాలను గౌరవించి, డ్రామాలు ఆపి వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎం.పి.ల బాటలో నడవాలని, తెలుగుదేశం, బి.జె.పి. ఎం.పి.లు తక్షణమే రాజీనామాలు కేంద్ర అధిష్ఠానం దిగివచ్చి ప్రత్యేక హోదా ఇస్తుందని, కాబట్టి ఆంధ్రప్రదేశ్ ఎం.పి.లందరు రాజీనామాలు చేయాలని ఏ పార్టీ ఎం.పి.లైతే రాజీనామా చేయరో వారిని భవిష్యత్‌లో అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి.సురేష్‌కుమార్, ఎం.సురేష్, యువజన విభాగం రాష్ట్ర అధికారి ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, విద్యార్థి నాయకులు కళ్యాణ్, రాధా, జి.నాని, సాయిక్రిష్ణ, క్రాంతికిరణ్, చిన్నబాబు, జోజ్, అనిల్, బాలాజీ, జీవన్, లీలాక్రిష్ణ, మల్లిఖార్జునరెడ్డి, రంజిత్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు మరియు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రవికుమార్, పూర్వ అధ్యక్షుడు కోటిరెడ్డి మద్దతు ప్రకటించారు.

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు అరికట్టాలి




విశాఖపట్నం : మహిళలు, పిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు, అకృత్యాలను నిరసిస్తూ ఆంధ్రా యూనివర్సిటీ న్యాయ కళాశాల విద్యార్థులు మరియు దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఉమెన్ స్టడీస్ విద్యార్థులు నోటికి నల్ల రిబ్బను కట్టుకొని మౌన నిరసన చేపట్టారు. న్యాయ కళాశాల నుండి విద్యార్థులు ర్యాలీగా బయల్దేరి ఏయూ మెయిన్ గేట్ వద్ద బయిటాయించి నిరశన తెలిపారు. అనంతరం సిరిపురం కూడలి వరకు ప్లకార్డులతో ర్యాలీగా వెల్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం చట్టాలని చేసి వదిలేయడం కాదు... వాటిని సరిగా అమలుపరిచి మహిళలకు రక్షణ కల్పించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సూర్య ప్రకాశ రావు గారు మాట్లాడుతూ... చిన్నపిల్లలపై అత్యాచారాలను అమానుషమైన ఘటనగా వర్ణించారు. ఇలాంటి ఘటనలను అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఇలాంటి హేయమైన ఘటనలను ప్రతిఘటించడంతోపాటూ, ప్రజలకు న్యాయపరమైన అవగాహన కల్పించడంలో ఏయూ న్యాయ విద్యార్థులు ఎప్పుడూ ముందుంటారని వివరించారు. ఈ నిరసన ప్రదర్శన కుల, మత, రాజకీయాలకు అతీతంగా జరిగిందని వివరించారు.

ఉమన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుమిత్రా మాట్లాడుతూ... అత్యాచారం ఒక కులాని, మతానికి సంబందించినది కాదని ఇది మానవత్వానికి సంబంధించిన విషయని, దీన్నికి వ్యతిరేకంగా అందరం కలసికట్టుగా పోరాడాలని పొలుపునిచ్చారు.

# ప్రత్యేకహోదా కోరుతూ బంద్ నిర్వహించిన జనసేన వైసీపీ సీపీఎం




సింహాచలం : బీజేపి కేంద్రప్రభుత్వం అంధ్రప్రదేశ్ కు ఎన్నిక్కల్లో ఇచ్చిన ప్రత్యేక ఆంధ్ర హామీని తుంగలో త్రొక్కి రోజుకోమాటతో తెలుగు ప్రజలకు మోసంచేసి నీరు మట్టి తెచ్చి వెంకన్న సాక్షిగా ఇచ్చిన హామీని ప్రక్కకు తోసి తెలుగు ప్రజలకు తీరని మోసంచేశారని వైసీపి సిపిఎం జనసేననాయకులు కేంద్రప్రభుత్వాన్ని విమర్శిస్తూ బందుకు పిలుపునిచ్చి సింహాచలంలో గల షాపులను బ్యాంకులను వాణిజ్యసముదాయంలను మూసివేయించి బందుకు అందరు సహకరించాలని కొరారు తొలిపావంచా వద్ద మెయిన్ రోడ్ పై మానవహారం చేపట్టి రహదారి దిగ్బంధనం చేసి వాహనాలను తిరగకుండా బంద్ చేశారు.

ఈ కార్యక్రమంలో గోపాలపట్నం జోన్ సిపిఎం నాయకులు ముద్దాడ రమణ సత్యనారాయణ కార్యకర్తలు కె ఎస్ బాలు వైసీపీ నుంచి సిటీకార్యదర్శి రామరాజు 72 వ వార్డ్ ప్రెసిడెంట్ కె ఈశ్వరరావు కార్యకర్తలు మజ్జి ధర్మరాజు సత్యన్నారాయణ మాస్టర్ పాల్గొనగ జనసేనపార్టీ నుంచి రామ రాజు ఇతర కార్యకర్తలు ఈ బంద్ లో పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరసన




విశాఖపట్నంః ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహా విశాఖ నగరశాఖ సోమవారం జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నిరసన చేపట్టింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు బుందేల్ ఖండ్ ప్యాకేజీని ప్రకటించాలని, విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు నిర్వహించిన బంద్‌లో భాగంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించింది. ముందుగా ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర శాఖ అధ్యక్షుడు పి.నారాయణ్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇరోతి ఈశ్వరరావులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే వరకు జర్నలిస్టులు ఐక్యంగా పోరాటం సాగిస్తారని ప్రకటించారు. రాష్ట్ర అభ్యున్నతికి జర్నలిస్టులు తమవంతు పాత్ర నిర్వహిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవ విషయాలను దృష్టిలో పెట్టుకొని, రాజకీయాలను పక్కన పెట్టి ప్రజల స్థితిగతులు మెరుగయ్యేందుకు ప్రత్యేక హోదాను వెంటనే ప్రకటించాలని కోరారు. దీనివల్ల రాష్ట్రంలో కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతాయని నిరుద్యోగ సమస్య తీరుతుందని చెప్పారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ నగరశాఖ అధ్యక్షుడు పి.నారాయణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టంను అనుసరించి ఏపీకి ప్రత్యేక హోదాను ప్రకటించి తీరాల్సిందేనని అన్నారు.

ప్రత్యేక హోదా వల్ల అదనంగా 15వేల నుండి 16వేల కోట్ల రూపాయల వరకు ఆదాయం రాష్ట్రానికి సమకూరనుందని చెప్పారు. హోదా సాధన కోసం మరిన్ని ఉద్యమాలు చేపడతామన్నారు. హోదా అనేది ఆంధ్రుల హక్కు అన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్షులు పి.నారాయణ్, ఏపీబ్రాడ్‌కాస్ట్ అసోసియేషన్ నగరశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, ఇతర ప్రతినిధులు శివప్రసాద్, దాడి రవికుమార్, కె.మురళీకృష్ణ, ఉదయ్‌కుమార్, టి.బంటయ్య, ఎం.కె.మోహన్‌రావు, నగేష్, ఇజ్రాయెల్, సిద్ధు, వై.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### హామీల అమలు కోరుతూ

# వైకాపా ఆధ్వర్యంలో ధర్నా




విశాఖపట్నం : ప్రత్యేక హోదా , విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ , విభజన హామీల అమలు కోరుతూ విశాఖ ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురుద్వార్ జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. మానవహారం ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి గుంటూరు భారతి మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైయిందన్నారు . పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేసారు. పార్లమెంట్ లో ఆనాడు బీజేపీ నేతలు ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఐదేళు చాలదని తాము అధికారంలో వస్తే 10 ఏళ్ళు ఇస్తామని చెప్పిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. నాలుగేళ్లు పాటు ప్రత్యేక హోదా వద్దు ప్యాకేజ్ ముద్దు అన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు యూ టర్న్ తీసుకున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి , రాష్ట్రంలోని తెలుగు దేశం పార్టీలు ప్రజలును మోసం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటూరు వెంకట నరసింహారావు , వార్డు అధ్యక్షులు పోలరావు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 61 ఫిర్యాదులు



విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 61 ఫిర్యాదులు అందాయి. అదనపుకమిషనర్ (ప్రాజెక్టు) సకలా రెడ్డి ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 61 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 22 ఫిర్యాదులు అందాయి. రెండవ జోన్ కు సంబంధించి రెండు, మూడవ జోన్‌కు సంబంధించి రెండు, నాలుగవ జోన్‌కు సంబంధించి మూడు, ఐదవ జోన్‌కు సంబంధించి 32 ఫిర్యాదులందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 4, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 4, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 12, యుసిడి విబాగానికి సంబంధించి 4, హార్టికల్చర్ విభాగానికి సంబంధించి ఒకటి, జివియంసి ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంకు సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 17, ఇతరులకు సంబంధించి 18 పిర్యాదులు అందాయి.

# ఏప్రిల్ 30 లోగా ఆస్తిపన్ను చెల్లించండి -5 శాతం రాయితీ పొందండి

### - కమిషనర్ హరినారాయణన్


విశాఖపట్నం : జివియంసి పరిధిలోని ఆస్తిపన్ను దారులు ఏప్రిల్ 30వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని కమిషనర్ హరినరాయణన్ పేర్కొన్నారు. ఏప్రిల్ 4వతేది నుండి (బుధవారం) ఆస్తిపన్ను దారులకు డిమాండ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆస్తిపన్నును వెంటనే మీకు దగ్గర లోని మీసేవకేంద్రం, జోనల్ కార్యాలయం, పురసేవ అప్లికేషన్ ద్వారా చెల్లించాలని కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో పన్నులు చెల్లించిన పన్నుదారులను కమిషనర్ అభినందించారు. పన్నులు సకాలంలో చెల్లించాలని, నగర అభివృద్ధికి సహకరించాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# 200 మందికి ఉచిత హోమియో వైద్య సేవలు

భీమునిపట్నం : కలిగొట్ల సిగ్నశ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిభిరం జరిగింది. ఫౌండేషన్ చైర్మెన్ కలిగొట్ల. శ్రీరామ చంద్రమూర్తి సంస్థ కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో హోమియో వైద్యులు డాక్టర్ జగన్నాద రావు, డాక్టర్ మోహన రావు ,డాక్టర్ ఉమా పతిలు సుమారు 200 మంది పరిక్షించి మందులు పంపిణి చేశారు.

ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ డైరెక్టర్లు కె.ఎస్.ఎన్. మూర్తి, కె,బానోజీరావు, కె.శ్రీనివాస రావు పాల్గొన్నారు.

# మీ కోసం అర్జీలు వేగంగా పరిష్కరించాలి



నర్సీపట్నం : మీ కోసం కార్యక్రమంలో దాఖలైన అర్జిలను వేగంగా పరిష్కరించాలని ఆర్‌డిఒ కె.సూర్యారావు అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన మీ కోసం కార్య క్రమంలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు, దరఖాస్తులు స్వీకరించారు. వృద్దాప్య పింఛన్లు కావాలని, భూతగాదాల పరిష్కారం కోసం ప్రజలు అర్జిలు అర్పించారు. భూతగాదాలకు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లను తీసుకురావాలని ఆయన సూచించారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
లోకో మోటివ్ క్లీనింగ్ పని
ప్రకటన నెం. WDS29-Loco cleaning-2018-20
పని పేరు: వార్షిక షెడ్యూలు ప్రకారం రెండు సంవత్సరాల కాలంపాటు లోకో మోటివ్ యొక్క వెలుపల & లోపల) క్లీనింగ్, రేడియేటర్ బ్లో అవుట్ & గార్డు తొలగించకుండా క్లీనింగ్, రేడియేటర్ బ్లో అవుట్ & గార్డు తొలగింపుతో మరియు లోకో క్లీనింగ్.
పని విలువ సుమారు: ₹ 1,07,88,255.00, బయానా: ₹ 2,03,950/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,000/-, పని పూర్తి చేయు కాలం: 24 నెలలు (2 సంవత్సరాలు).
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 21.05.2018న 1100 గంటలకు
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.
సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు
విశాఖపట్నం
PR-33/J/18-19

# విజయభాను సంపాదకీయం

## పెరుగుతున్న ఉద్రిక్తత

సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న సిరియాపై మళ్ళా యుద్ధ మేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. క్షిపణిదాడులకు సిద్ధంగా ఉండాలంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తత పెరిగిపోయింది. రష్యా తీవ్రంగా స్పందించడంతో క్షిపణి దాడి చాలా తొందరగా జరుగవచ్చు. అంత తొందరగా జరుగకపోవచ్చు అంటూ ట్రంప్ కొంత మాట మార్చారు. అయినా అమెరికా, యూరప్ దేశాల తీరునుబట్టి అవసరమైతే సిరియాపై దాడికి సిద్ధపడుతున్నాయన్న సూచనలు కనిపిస్తున్నాయి. ట్రంప్ విదేశీ పర్యటనను మానుకొని మిత్రదేశాలతో మంతనాలు జరుపుతున్నారు. బ్రిటన్ ప్రధాని థెరీసా మే అత్యవసరంగా మంత్రివర్గ సమావేశం జరిపి అవసరమైతే దాడికి ఆమోదం పొందారని తెలుస్తున్నది. సిరియాపై దాడి చేయడానికి అనువైనంత దగ్గరగా తమ జలాంతర్గాములను తరలించడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సిరియాకు మద్దతు ఇస్తున్న (రష్యా, ఇరాన్) దేశాలపై దాడి చేయబోమని, రసాయనిక నిలువల పైనే దాడులు సాగుతాయని ఫ్రాన్స్ రక్షణశాఖ అధికార ప్రతినిధి ప్రకటించారు. సిరియాపై క్షిపణిదాడులు సాగిస్తామన్న అమెరికా ప్రకటనకు రష్యా తీవ్రంగా స్పందించింది. సిరియాపైకి దూసుకొచ్చే క్షిపణులను తాము అడ్డుకోవడమే కాదు, ప్రయోగ వేదికలపై ప్రతిదాడులు చేస్తామని పశ్చిమాసియాలోని రష్యా దౌత్యవేత్త ఒకరు హెచ్చరించారు. అంటే క్షిపణిదాడులు సాగిస్తున్న విమానాలను కూల్చివేయడానికి, ఓడలను ధ్వంసం చేయడానికి రష్యా వెనుకాడదు. సిరియాలోని నిర్దిష్ట స్థలాలపై, పరిమిత దాడులు సాగించాలనేది నాటో దేశాల ఆలోచన కావచ్చు. కానీ ఒకసారి యుద్ధం మొదలైన తర్వాత పరిణామాలు ఎటు సాగుతాయో చెప్పడం కష్టం. రసాయనికదాడులను అరికట్టేందుకు తాము దాడులు సాగిస్తామని అమెరికా, యూరప్ దేశాలు పైకి అంటున్నప్పటికీ, అసలు కారణం వేరే ఉంది. పశ్చిమాసియాను పూర్తిగా తమ చేతి లో పెట్టుకోవాలని నాటో దేశాలు, ఇజ్రాయెల్ ప్రయత్నిస్తున్నాయి. నాటో దేశాలు ఇరాక్‌పై దాడిచేసిన తర్వాత ఆ దేశంలో ఇరాన్ ప్రాబల్యం విస్తరించింది. ఆ తర్వాత పశ్చిమ దేశాలు సిరియా అధ్యక్షుడు అస్సాద్‌ను దించివేయాలనే పథకంలో భాగంగా ఆ దేశాన్ని యుద్ధభూమిగా మార్చాయి. కానీ చివరికి సిరియాలో రష్యాతోపాటు, ఇరాన్ ప్రాబల్యం స్థిరపడ్డది. సిరియా దక్షిణభాగంలో ప్రభుత్వ బలగాలు పాతుకపోవడం ఇజ్రాయెల్‌కు పక్కలో బల్లెంగా మారింది. సిరియా తూర్పు ప్రాం తంలో ఇరాక్ సరిహద్దు వరకు అమెరికా దళాలు పలుచగావిస్తరించిఉన్నాయి. ఈ ప్రాంతం నుంచి అమెరికా దళాలను తరిమివేయాలని ఇరాన్ భావిస్తున్నది. అటు సౌదీ అరేబియాతో యెమెన్‌లో దాడులు సాగిస్తున్న అమెరికా ఖతర్‌ను కూడా కట్టడి చేస్తున్నది. ఇటు సిరియా- ఇరాక్ ప్రాంతంలో రష్యా, ఇరాన్ ప్రాబల్యాన్ని దెబ్బకొట్టాలని భావిస్తున్నది. సిరియా అధ్యక్షుడు అస్సాద్‌ను దింపివేయాలనే అజెండాతో అమెరికా యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో రష్యా, ఇరాన్, టర్కీ, సౌదీ అరేబియా, ఇస్లామిక్ మిలిటెంట్లు, ఇతర తిరుగుబాటుదళాలు తలదూర్చాయి. ఎవరి అజెండా వారిది. దాదాపు నాలుగు లక్షల మంది మరణించగా, కోటి మందికి పైగా శరణార్థులుగా మారారు. అమెరికా కొంత వెనుకకు తగ్గి, ఇస్లామిక్ మిలిటెంట్లు తోకముడిచిన తర్వాత సిరియాలో యుద్ధం తగ్గుముఖం పట్టింది. కానీ సిరియా సమాజం ఇంకా తెప్పరిల్లలేదు. ఈ దశలో అమెరికా మళ్ళా దాడులకు దిగితే పశ్చిమాసియాలో ఏయే వర్గాలు తలెత్తి పోరాటం ఏ రూపం తీసుకుంటుందో అంచనా వేయడం కష్టం. సిరియాలో అమెరికా మద్దతుగల తిరుగుబాటుదారులు క్రమంగా బలహీన పడుతున్నారు. తూర్పు ఘౌటా ప్రాంతంలోని కొంత భూభాగం ఇటీవలివరకు ఈ తిరుగుబాటుదారుల చేతిలోనే ఉంది. దాదాపు ఆరువారాల పాటు ఈ ప్రాంతంలో తీవ్ర పోరు సాగింది. వందలాది మంది మరణించారు. ప్రభుత్వ దిగ్బంధాన్ని, దాడులను భరించలేని తిరుగుబాటుదారులు రష్యాతో అంగీకారానికి వచ్చి, ఆ ప్రాంతాన్ని విడిచి వెళ్ళిపోయారు. ఈలోగా సిరియా ప్రభు త్వం ప్రజలపై రసాయనిక ఆయుధాలను ప్రయోగించిందనేది అమెరికా ఆరోపణ. ఈ దాడిలో నలభై నుంచి ఎనభై మంది వరకు మరణించారని అంటున్నారు. రసాయనిక దాడి అమెరికా జరిపించిన తంతు అని, తమ దాడికి నైతిక మద్దతు కూడగట్టుకోవడానికి ఈ ఉదంతాన్ని సృష్టించిందని రష్యా ఆరోపిస్తున్నది. రసాయనిక ఆయుధాలు ప్రయోగించింది నిజమే అయితే వాటిని కట్టడి చేయడానికి అంతర్జాతీయస్థాయిలో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టాలె.

## ఘనంగా నూకాలమ్మ గుడివద్ద అన్న సమారాధన



భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాల్లో బాగంగా చివరిగా గుడి వద్ద అన్నసమారాదన కార్య క్రమం జరిగింది. ఈ అన్న సమారాదనకు సుమారు రెండు వేలకు పైగా అమ్మవారి భక్తులు హాజరు అయ్యారు. ఈ కార్య క్రమం ఉత్సవ కమిటీ, అలయ కమిటి,మెంబెర్స్, వంశపారం పర్య పూజారి చౌదరి సత్యరావు కుమారులు చౌదరి సత్యరాజ్, చౌదరి.నూకా వెంకటేష్, దాతల సహయ సహకారాలతో నిర్వహించారు.

ఈ కార్య క్రమంలో భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటానూకరాజు దేవాలయ ధర్మ కర్తల మండలి చైర్మన్ కె.నాగరాజు, దేవాలయ కార్యనిర్వాహణాధికారి కె.శ్రీనివాస రావు, ఎండోమెంట్ గుమస్తా పి.రాజు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, ప్రధాన కార్యదర్శి గిడుతూరి.శ్రీనివాసరావు, కోశాధికారి పలుకూరి శ్రీనివాస రావు, అర్గ నైజింగ్ సెక్రటరి , గాడు.అప్పల నాయుడు (ఆనంద్), కో ఆర్డినేటర్ , కాసరపు.పెద్ద ఎల్లాజీ, ఉత్సవ కమిటీ సభ్యులు అల్లిపిల్లి నరసింగరావు, మైలపల్లి లక్ష్మణరావు, ముత్యాలరావు, పి.యోగి ,కె.అప్పన్న, వి.కోదండ, ఉత్సవ కమిటీ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోసం అర్ధనగ్న నిరసన



అర్ధనగ్న నిరసన చేస్తున్న నాయకులు

కొయ్యూరు : కేంద్ర ప్రభుత్వం వైఖరిని వ్యతిరేకిస్తూ మండలంలో అన్ని రాజకీయ పార్టీలు బంద్, నిరసనలు పాటించాయి. ప్రత్యేక హోదా ఇస్తామని మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని రాజకీయ పార్టీలు, వ్యాపార సంస్థలు బంద్ పాటించాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో అన్ని వ్యాపార సంస్థలు మూత పడ్డాయి. బస్సులు, ఆటోలు, బంద్‌ను పాటిం చాయి. ప్రత్యేక హోదా కావాలి, ఆంధ్రకు ఆదు కోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఎక్కువగా చేస్తామని అన్ని పార్టీ నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నుండి బడుగు రమేష్, ఇరువాడ దేముడు, తాతాజీ, వైసిపి నుండి గోవర్ధనగిరి, సోమగాంధీ, గాడి సత్యనారాయణ, సిపిఎం నుండి సూరిబాబు, జనసేన నుండి సాగిన బుజ్జిబాబు, కొత్తల నానాజీ తదితరులు పాల్గని అర్ధనగ్నంగా మోకాలు పై నిరసన పాటించారు.

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం



అచ్యుతాపురం: మండలంలో అఖిలపక్షాల ఆధ్వ ర్యంలో బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుండి అఖిలపక్షాల నాయ కులు, స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌లో బాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, బ్యాంక్‌లు, పోస్ఠాఫిస్, షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. నాయకులు జండాలు పట్టుకొని మండల కేంద్రమైన అచ్యుతా పురంలో గల వీధులన్నీ తిరిగి, నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేసారు. అనంతరం ప్రధానమంత్రి మోదీ డౌన్ డౌన్, ముఖ్యమంత్రి చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. అనంతరం జరిగిన సమా వేశంలో అఖిలపక్షాల పార్టీ నాయకులు మాట్లాడుతూ విభజన చట్టంలో పొందుపరచిన హామీలన్నీ నెరవేర్చే వరకూ ఆందోళనలు చేపడ తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుస వైకరి విడనాడాలని ధ్వజమెత్తారు. వెంటనే ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వేజోన్, పోల వరం ప్రాజెక్ట్ మొదలగు 19 అంశాలు నెర వేర్చాలని, లేకపోతే రానున్న రోజుల్లో ఉధ్యమాలు మరింత తీవ్ర స్థాయిలో ఉదృతం చేస్తామని హెచ్చ రించారు. ఇప్పటి కైనా ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ద్వంద్వ వైఖరి విడనాడి అఖిలపక్షాలతో సహకరిం చాలని కోరారు. అలాకాని పక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలే బుద్ధి చెబుతారని తెలియజేసారు. ఈ బంద్‌లో సిపిఎమ్ నాయకులు రొంగలి రాము, కూండ్రపు సోమునాయుడు, కర్రి అప్పారావు, వైఎస్ఆర్ సిపి జిల్లా యువజన అద్యక్షులు లాలం రాంబాబు, అచ్యుతాపురం మండల కన్వీనర్ మారిశెట్టి సూర్య నారాయణ, వైఎస్ఆర్‌టియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి చోడిపల్లి అప్పారావు, కాంగ్రేస్ నాయకులు కూండ్రపు అప్పారావు, ఒరుపుల అప్పలరాజు, మడక చిన్నా, తనకాల అనంతరావు, జనసేన యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త శెట్టి చిరంజీవి, మాడెం సూరి అప్పారావు అధిక సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ విజయవంతం చేశారు.



## మీ కోసం అర్జీలు వేగంగా పరిష్కరించాలి

**దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ సూర్యారావు**

నర్సీపట్నం : మీ కోసం కార్యక్రమంలో దాఖలైన అర్జీలను వేగంగా పరిష్కరించాలని ఆర్‌డిఒ కె.సూర్యారావు అధికారులను ఆదేశించారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు, దరఖాస్తులు స్వీకరించారు. వృద్ధాప్య పింఛన్లు కావాలని, భూతగాదాల పరిష్కారం కోసం ప్రజలు అర్జీలు అర్పించారు. భూతగాదాలకు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్లను తీసుకురావాలని ఆయన ఆదేశించారు.అలాగే గ్రామంలో అపరిష్కృతమైన సమస్యలు వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సోమరాజు, కె.మల్లేష్, కె.వెంకటేష్, బి.వెంకటేష్, గొట్టుపల్లి సత్యనారాయణ, బండి అబ్బాయిదొర, పొడుగు లక్ష్మణరావు, పి.చిన్నబ్బాయి పాల్గన్నారు.

## సమయం (కవి సమయం)

### ‘మహా సంగ్రామం’

సంగ్రామమే... మహా సంగ్రామమే
మానవ జీవన యానం.
జన జీవన పయనంలో గమ్యం చేరే వరకు
సంగ్రామ యోధులై సారించాలి
తన్ను-తాను రక్షించుకొంటూ;
ఎదుటవార్ని రక్షించే సమరశీలులై మెలగాలి ...॥సం॥
తెల్లవారిందే తడువు
తుంభా - దుడ్డూ పట్టుకొని
పరుగు - నడకలు కొందరైతే;
కారులు - వేన్‌లు కొందరైతే;
బస్సులు - లారీలు కొందరైతే;
బైక్‌లు కొందరైతే;
ఘీంకార శబ్దాలతో అందరు
పరుగులు తీస్తుంటే; కనురెప్పపాటులో;
ట్రాఫిక్ సిగ్నల్స్ సెంటర్‌లో రెడ్ సిగ్నిల్ పడితే;
ట్రాఫిక్ నిబంధనల హెచ్చరికలు వినబడుతుంటే ...॥సం॥
భుజాన నాగలి పట్టుకొని బయలుదేరిన రైతన్న
పైర్ పొలంలో సంగ్రామమే
ఫలసాయం ఇంటికి వచ్చే వరకు
మహాసంగ్రామమే
హోరున - పోరున - ఘోరున
సాగేసంద్ర కెరటాలపై
రాటుకు - పోటుకు
మునుగుతూ - తెలుతూ
పడవను నడ్పె జాలారుల జీవనయానం
మహా సంగ్రామమే.
మేఘాలలో - గాలి మేఘాలలో
విమానయానాలలో జనజీవనం
మహా సంగ్రామమే ...॥సం॥

రచయిత
యల్.సిద్ధూ
సెల్:7702977293

## పంచాంగం


| మాసం : చైత్ర ; తిథి : వైశాఖ శుద్ధ పాడ్యమి ఉ.6.32; విదియ రా.తె.5.05; భరణి రా.తె.3.16;మ.వ.1.12ల 2.45 | మంగళవారం 17-04-2018 |
|---|---|

a **మేషం** : పిల్లల, ప్రియతముల విషయంలో అధికంగా ఖర్చు చేస్తారు. అవివాహితులకు అనుకూలం. శస్త్ర చికిత్స సమయంలో వైద్యులకు ఏకాగ్రత అవసరం. చేతి వృత్తులు, చిరు వ్యాపారులు, చిన్న తరహా పరిశ్రమల వారికి ఆశాజనకం. ఉద్యోగులు అపరిచిత వ్యక్తుల పట్ల వ్యవహరించండి. కుటుంబీకులతో ఉత్సాహంగా గడుపుతారు. b **వృషభం** : అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. లీజు, ఏజెన్సీ, నూతన కాంట్రాక్టుల విషయంలో పునరాలోచన అవసరం. పెద్దల సానుభూతి లభిస్తుంది. కిరాణా, ఫ్యాన్సీ, గృహోపకరణ వ్యాపారులను పురోభివృద్ధి. c **మిధునం** : విద్యా విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ లభిస్తుంది. నూతన వస్తు ప్రాప్తి. విదేశీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పండ్ల, కూర, పానీయ వ్యాపారస్తులకు అనుకూలం. d **కర్కాటకం** : స్త్రీలు భేషజాలు పోకుండా పరిస్థితులకు అనుగుణంగా మెలగవలసి ఉంటుంది. కార్య సాధనలో జయం పొందుతారు. నూతన వ్యాపారాలకు సంబంధించిన ఒక నిర్ణయానికి వస్తారు. భాగస్వామి విషయంలో ఆందోళన చెందుతారు. రావలసిన ధనం సకాలంలో మీ చేతికందును. e **సింహం** : దూర ప్రయాణాల లక్ష్యం నెరవేరుతుంది. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయవాదులను సంప్రదిస్తారు. మీ అంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ఖర్చులు అధికమైనా ప్రయోజనపరంగా ఉంటుంది. f **కన్య** : వ్యాపార రంగంలోని వారికి అభివృద్ధి కానవస్తుంది. ఆర్థిక లావాదేవీలకు అనుకూలం. ఆరోగ్య విషయంలో జాగ్రత్త పాటించండి. కుటంబ సభ్యుల ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. g **తుల** : ఊహించని ఖర్చులు మీ అంచనాలు దాటిన మిత్రుల సహాయ సహకారముల వలన సమసిపోగలవు. ఉద్యోగస్థులకు పురోభివృద్ధి కాన వచ్చిన కొంత మంది మాట తీరు, కొన్ని వార్తలు మీకు ఆందోళన కలిగిస్తుంది. కొంత మంది మిమ్మల్ని ధన సహాయం అర్థిస్తారు. h **వృశ్చికం** : విందులు, వినోదాల్లో పాల్గొంటారు. నూతన పరిచయాలు పెంచుకుంటారు. సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఏకాగ్రతతో వ్యవహరిస్తారు. నిరుద్యోగులకు అవకాశం లభించిన దాన్ని వినియోగించుకోలేరు. i **ధనుస్సు** : వృత్తి, వ్యాపారానికి సంబంధించి ఓ సమాచారం కలవర పరుస్తుంది. సృజనాత్మకంగా ఆలోచిస్తారు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి కీలకమైన సమాచారం అందుకుంటారు. j **మకరం** : కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. మీ కళత్రం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. మీ సంతానం ఆరోగ్యం, విద్యా విషయాల గురించి ఆలోచిస్తారు. వాహన యోగం పొందుతారు. k **కుంభం** : ఏజెంట్లు, బ్రోకర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు శ్రమకు తగిన ఫలితం కానవస్తుంది. మీ అంతరంగిత సమస్యలకు పరిష్కార మార్గం కానరాగలదు. మీ అలవాట్లు, బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. L **మీనం** : కొబ్బరి, పండ్ల, పానీయ వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. స్పెక్యులేషన్ కలసిరాగలదు. వృత్తులలోని వారికి, పౌరోహితులకు చికారు తప్పదు. పారిశ్రామిక రంగంలోని వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోకండి.

## వెల్లువెత్తిన నిరసన

### స్వచ్ఛంధంగా జరిగిన బంద్


### టిడీపీ బిజెపి మినహా అన్ని పార్టీలు మద్దతు




అనకాపల్లి : ప్రత్యేక హోదా విభజన హామీల అమలుకు డిమాండ్ చేస్తూ సోమవారం జరిగిన బంద్‌కు స్వచ్ఛందంగా ప్రజలు సహకరించారు. టీడీపీ బిజెపి మినహా అన్ని పార్టీలు ప్రజా సంఘాలు బంద్‌లో పాల్గొన్నాయి. ఉదయం నుంచి పట్టణంలో తిరుగుతూ బంద్ నిర్వహించారు. సినిమాహాలులు మూతపడ్డాయి. విద్యా సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు దాదాపు 80 శాతం పనిచేయలేదు. నెహ్రూచౌక్ జంక్షన్‌లో అన్ని పార్టీలు ప్రజా సంఘాల ప్రతినిధులు శిభిరం ఏర్పాటు చేసి బంద్‌ను పర్యవేక్షించారు. ఆర్టీసీ బస్సులు మధ్యాహ్నం వరకు డిపోలకే పరిమితం అయ్యాయి. ఈ సందర్భంఘా నెహ్రూచౌక్ జంక్షన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిపిఎం, సిపిఐ ఉత్తరాంధ్ర చర్చావేదిక ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. ఏపికి ప్రత్యేక హోదా ప్రకటించాలని, విభజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేసారు. సిపిఐ, సిపిఎం, వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్, జనసేన, లోక్‌సత్తా, ఆమ్ ఆద్మీ, పార్టీ నాయకులు బంద్‌లో పాల్గొని ప్రసంగిం చారు. రోడ్లపై ర్యాలీలు నిర్వహించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. దంతులూరి దిలీప్ కుమార్, బాలకృష్ణ, వైఎన్ భద్రం, ఆళ్ల నాగేశ్వరరావు, కనిశెట్టి సురేష్ బాబు, జాజుల రమేష్, మందపాటి జానకిరామరాజు తదితర ఏపికి ప్రత్యేక హెూదా విభజన హామీలు నేరవేర్చని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనకు వచ్చే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని, అన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకుండా బిజెపి ప్రభుత్వం ఎదురుదాడికి దిగిందని, మోడీ దీక్ష చేపట్టడంపై ప్రజా స్వామ్యాన్ని అవహేళన చేసినట్లైందని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. పార్లమెంట్ సమావేశంలో అవిశ్వాసంపై చర్చకు రాకుండా, అన్నా డిఎంకె ఎంపీలను, అడ్డం పెట్టు కుని, కాలయాపన చేసారని అన్నారు. ఢిల్లీలో ప్రత్యేక హోదాకోసం వైఎస్ఆర్ పార్టీ ఎంపీలు రాజీనామా చేసి, ముక్త కంఠంతో ప్రత్యేక హెూదాపై పోరాటం చేస్తుంటే తెలుగుదేశం పార్టీ ఎంపీలు మాత్రం దొంగ నాటకాలు ఆడుతూ రాజీనామాలు చేయకుండా, కాలయాపన చేయడం ప్రజలు చూస్తున్నారని, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం డిపాజిట్లును కోల్పోతుందని వారు అన్నారు. వర్తక, వ్యాపార, వాణిజ్య సంఘాలు హోటల్స్, సినిమాహాల్స్, ప్రభుత్వ కార్యా లయాలు, బ్యాంకులు, ఆర్టీసి బస్సులు, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు బంద్‌కు మద్దతు తెలి పాయి. పెద్ద ఎత్తున అఖిలపక్ష పార్టీ నాయకులు, పార్టీ జెండాలు ఫ్లెక్సీలతో రోడ్లపై, ర్యాలీలు, నిర్వహించారు. జన జీవనానికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా, శాంతియుతంగా బందును నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బంద్‌తోనైనా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా విభజన హామీలు నెరవేర్చాలని, లేకుంటే నిరసనలు మరింత ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నాయకులు, ఆడారి అప్పారావు, శ్రీరాందాసు అబ్బులు, తాకాశి వెంకటేశ్వరరావు, కోరిబిల్లి శంకరరావు, కోన లక్ష్మణ్, సిహెచ్ నాగరాజు, గోవింద, మాణిక్యం, గోపాల్, రమణ, చిన్ని, గొర్లి సూరిబాబు, రమేష్, ఆళ్ల నాగేశ్వరరావు,శ్రీను, మళ్ల బుల్లిబాబు, శ్రీరాందాసు గోవిందరావు, బర్నికాన రాము, మళ్ల శ్రీను, సిపిఎం నాయకులు భాస్కర్, శ్రీను, శ్రీరాం, హరిబాబు, విల్లూరి పైడారావు, గంగాధర్, బివి కృష్ణారావు, పరి, భాను, రమణ, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గంజాయి పట్టివేత




పట్టుబడిన గంజాయి

కొయ్యూరు : విశాఖ ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి తరలిస్తుండగా గంజాయి పట్టుబడిందని స్థానిక ఎస్సై రుక్మంగధరరావు తెలిపారు. ఎస్సై అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మర్రిపాలెం చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు 906 కేజీలు సుమారు 2లక్షల విలువైన గంజాయి పట్టుబడిందని ఎస్సై తెలిపారు. ఐసన్‌వ్యాన్ పట్టుబడిందని నిందితులు పరారీలో ఉన్నా రని ఆయన తెలిపారు.

## యలమంచిలిలో బంద్ పాక్షికం

యలమంచిలి రూరల్ : యలమంచిలిలో బంద్ పాక్షింగా జరిగింది. ప్రత్యేక హోదా సాధన కోసం వైసిపి, సిపిఎం, సిపిఐ, జన సేన కార్యకర్తలు భారీ ఎత్తున బైక్‌లపై తిరుగుతూ బంద్ నిర్వహించారు. ఎటువంటి వాణిజ్య సంస్థలు తెరుకోలేదు. సినిమా హాళ్ళు మూతపడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాల సైతం బంద్‌తో మూతపడ్డాయి.





# భారతికి జెడ్పీటిసి పైలా అభినందన



పరవాడ: పరవాడ మండలము తాణాం గ్రామంలో గల పదవతరగతి చదువుచున్న గోరపూటి భారతిని సోమవారము జిల్లా ప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, ఎఫ్‌సిఐ మెంబర్ పైల సన్యాశిరాజు అభినందించారు. ఇటీవల మునగపాక మండలము పాటిపల్లి గ్రామంలో జరిగిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో అంబేద్కర్ జీవితచరిత్ర వ్రాసి మొదటి బహుమతి పొందారు. ఈ మేరకు సోమవారము జిల్లా ప్రాదేశికసభ్యులు పైలజగన్నాదరావు, ఎఫ్‌సిఐ మెంబర్ పైలసన్యాశిరాజుచేతులు మీదుగా గొరుపూటి భారతికి మూడువేలు రూపాయలుతో పాటు షీల్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, మాజీసర్పంచ్ పైలరామారావు, గండిదేముడు, బుగిడి గోవింద, బొడ్డిపల్లి అప్పారావు, డిఎమ్ఎల్ నాయుడు, గొరుపూటి(ఎల్ఐసి) నాయుడు, వర్రి పరిదేశినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న బీమా పరిహారం అందచేత

భీమునిపట్నం : 23 వార్డు లో మరణించిన తొడుగు శ్యామలమ్మ (58) చంద్రన్న భీమా పధకం ద్వారా ఆమె భర్త ఎల్లాజీ కి తక్షణ సాయం గా సోమవారం ఐదు వేలు రూపా యలు నగదు భీమిలి, టి.డి.పి.జోన్ అధ్యక్షులు గంటా.నూకరాజు, అందజేసారు.ఈ కార్యక్రమం లో చంద్రన్న భీమా మిత్ర సభ్యురాలు పోతిన .వెంకటలక్ష్మి,జన్మభూమి కమిటీ సభ్యులు అప్పికొండ నూకరాజు, జె.మురళి, జి.రాజు, గిడుతూరి శ్రీనివాస రావు, వి.సత్యారావు,వి.పోతురాజు,కాగుపాటి.శంకర్ .వి.కోదండ తదితరులు పాల్గొన్నారు.

# భీమిలిలో చలివేంద్రాలు ఏర్పాటు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు భీమిలి డివిజన్ లో సోమవారం పాతబస్టాండ్ మరియు చిన్న బజారు వద్ద చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జోనల్ కమిషనర్ సన్యాసినాయ్డు,భీమిలి డివిజన్ ప్రెసిడెంట్ గంటా నూకరాజు, గాడు.సన్యాసినాయ్డు, పి.యోగి గిడుతూరి.శ్రీనివాసరావు, కాసరపు. నాగరాజు, డి.ఎస్.వర్మ, టి.డి.పి. నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హొదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## డిసిసి అధ్యక్షులు యడ్ల ఆదిరాజు

విజయనగరం : జిల్లాలో ప్రత్యేక హొదా సాదన సమితి ఆధ్వర్యంలో రాష్ట్రబంద్‌లో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో బైటాయించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అ ధ్యక్షులు యడ్ల ఆదిరాజు మాట్లాడుతూ హొదా సాదన కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుందన్నారు. మార్చి 16, 17, 18 తేదీల్లో జరిగిన ఎఐసిసి ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు డోల శ్రీనివాసరావు, బి.భానుమూర్తి, ఎస్.ఖలీల్, పతివాడ రాజు, ఎస్.శ్రీనివాసరావు, సరగడ రమేష్, సుంకరి సతీష్ కుమార్, ఎల్.సూరిఅప్పారావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితురాలిని పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

విజయనగరం : పూసపాటిరేగ ఎస్సీ కాలనీకి చెందిన పాండ్రంగి రమణమ్మపై జరిగిన అత్యాచారాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండింస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యువతి, వికలాంగురాలిపై దాడి చేయడకం దారుణమన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను కాంగ్రెస్ నేతలు బి.భానుమూర్తి, డోల శ్రీనివాస్, ఎస్.ఖలీల్ సోమవారం పరామర్శించారు. ద్రోహులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి చేసింది మంత్రి అయ్యన్నే

నాతవరం : మండలంలోని సరుగుడు పంచాయతీ యరకంపేట గ్రామంలో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇచ్చిన నిధులతో సిసి రోడ్లు, వాటర్ ట్యాంకు మరమ్మత్తులు, సోలార్ ట్యాంకులు, గ్రావెల్ రోడ్డు వేయించి నప్పటికీ లేటరైట్ మైన్స్ వారు వేయించారని చెప్పుకోవడం సరైంది కాదని అని యరకంపేట గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి వై.నాగ సతీష్, బిఎస్.కృష్ణలు అన్నారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యరకంపేట గ్రామం టీడిపికి కంచుకోట లాంటి దన్నారు. మంత్రి మంజూరు చేసిన అభివృద్ధి కార్య క్రమాలను లేటరైట్ మైన్స్ వారు చేయించారని చెప్పడం సమంజసం కాదన్నారు. సరుగుడుకు చెందిన కొందరు టిడిపి పార్టీని చెల్లాచెదురు చేస్తున్నాయని వారు ఆరోపిం చారు. దీనికి మంత్రి గ్రామాల్లో పర్యటించి అసలు విషయాన్ని స్పష్టం చేయాలని కోరారు. మైన్స్‌ను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. అలాగే గ్రామంలో అపరిష్కృతమైన సమస్యలు వెంటనే స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సోమరాజు, కె.మల్లేష్, కె.వెంకటేష్, బి.వెంకటేష్, గొట్టుపల్లి సత్యనారాయణ, బండి అబ్బాయిదొర, పొడుగు లక్ష్మణరావు, పి.చిన్నబ్బాయి పాల్గొన్నారు.

# మీ కోసం (ప్రజావాణి 105 దరఖాస్తులు)



విశాఖపట్నం : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసం (ప్రజావాణి) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి తమ వినతులను అధికారులకు సమర్పించారు. సోమవారం మీ కోసం కార్యక్రమానికి 105 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్ర బంద్ నేపధ్యంలో తక్కువ సంఖ్యలో ఫిర్యాదుదారులు హాజరైనారు. జెసి-2 డా.సిరి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్ర శేఖర్‌రెడ్డి, ఎస్‌డిసి సత్తిబాబు, మీ కోసం కార్య క్రమంలో పాల్గొని పలు ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి స్వయంగా వినతులను స్వీకరించారు. గృహాలు, రేషన్ కార్డులు, భూమి వివాదాలు, పింఛన్ల మంజూరు మరియు ఇతర సమస్యలకు



సంబం ధించిన విజ్ఞాపనలను సమర్పిం చారు. మీ కోసం కార్య క్రమంలో వివిధ శాఖలకు సంబం ధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### డయల్ యువర్ కలెక్టర్‌కు 13 ఫోన్ కాల్స్

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 13 ఫోన్ కాల్స్ ద్వారా బాధితులు తమ వినతులను విన్నవించు కున్నారు. జాయింట్ కలెక్టర్-2 డా.సిరి ఫోన్ కాల్స్ స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారు లను వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకో వల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భీమిలి, తగరపువలసలలో బంద్ ప్రశాంతం



భీమునిపట్నం : రాష్ట్ర విభజన హామీలను నెర వేర్చాలనీ డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న బంద్ లో భాగంగా సోమవారం భీమిలి, తగరపువలస లలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్ లో వ్యాపార సంస్థలు,పాఠశాలలు, సినిమా థియేటర్లు స్వచ్ఛందంగా మూసివేశారు. రవాణా సంస్థలు సైతం స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయా లని అన్నారు. భీమిలి లో తగరపువలసలో వైకాపా పట్టణ అధ్యక్షులు అక్కరమాని. వెంకటరావు, నాయ కులు ఎస్.కరుణాకర్ రెడ్డి,వాసుపల్లి. కొండబాబు, అల్లిపిల్లి నర్సింగరావు, కాసరపు పెదఎల్లాజీ, కదిరి.ఎల్లాజీ ,విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆర్.ప్రభాకర్ నాయడు (వైకాపా), అల్లుబాబూరావు, ద్వార కృష్ణ, సరగడ ఈశ్వర్రావు (సి.పి.ఐ) రవ్వ నర్సింగరావు, ఎస్.అప్పల నాయుడు(సి.పి.ఎం) ,ఎల్లపు. సత్యారావు, ఎ.రాము నాయుడు (కాంగ్రెస్), కంటుభుక్త.రామానాయుడు, కంటుభుక్త సునీత (అంధ్రచైతన్య పార్టీ ), జనసేన తదితర పార్టీ నాయకులు ఈ బంద్‌లో పాల్గొన్నారు.

## ఈనెల 18న

# విశాఖలో జ్యూయల్ వన్ షోరూం ప్రారంభం



విశాఖపట్నం: ద్వారకానగర్‌లో ప్రముఖ హోటల్ వద్ద ఈనెల 18న అక్షయ తృతీయ సందర్భంగా జ్యూయల్ వన్ పేరిట ఆభరణాల నూతన షోరూం ప్రారంభించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపధ్యంలో సోమవారం నగరంలోని హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఏజీఎం ముత్తుకుమార్ మాట్లాడుతూ సంస్థ ఎండీ కె.శ్రీనివాసన్ ఆలోచన లకు రూపకల్పనే నూతన షోరూం అన్నారు. తమ సంస్థ ప్రథమ షోరూం 2013లో పాండిచ్చేరిలో ప్రారంభ మైనదని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థగా 4 లక్షల డిజైన్స్ కలెక్షన్ చేశామన్నారు. ఆభరణాల తయారీలో ఫినిషింగ్ ప్రాధాన్యత సంతరించుకుని ఉంటుందన్నారు. ఇతర టంకాల కంటే ఉత్తమమైన ఇండియన్ టంకాన్ని తయారీలో వినియోగిస్తున్నామని , తక్కువ బరువుతో మహిళలు మెచ్చే అనేక డిజైన్‌లలో ఆభరణాలు అందిస్తున్నామని అన్నారు. ఈ సమా వేశంలో కె.ఎన్.వాసుదేవరావు, సంజేష్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో బంద్ విజయవంతం



బంద్‌లో భాగంగా బ్యాంకును మూయిస్తున్న సిపిఐ నాయకులు



బ్యాంక్ వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నంలో బంద్ విజయవంతమైంది. ప్రత్యేక హోదా నినాదాలతో నర్సీపట్నం హోరెత్తింది. సిపిఐ, వైసిపి, జనసేన, సిపిఎం తదితర పార్టీలన్నీ చేయి కలిపాయి. తెరచి ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను, బ్యాంకులను నాయకులు దగ్గరుండి మూయిం చారు. సినిమా హాళ్లు మూతపడ్డాయి. హోటళ్లు తెరవలేదు. ఆర్టీసి బస్టాండ్‌లో బస్సులు కదల్లేదు. వర్తకవాణిజ్య సంస్థలన్ని మూత పడ్డాయి. ఆర్డీవో కార్యాలయం తెరచి ఉండటంతో వైసిపి నాయ కులు వెళ్లి ఆర్డీవోకు విన్నవించి బంద్‌కు సహకరించాలని కోరడంతో ఆర్డీవో కార్యాలయాన్ని మూయించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి, ఏఐటియుసి నాయకులు ఎం.అప్పల రాజు, వైసిపి నుంచి నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, వైసిపి మండలాధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సుబ్బన్న, సిద్దా, జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంఖీ ఫార్మసీని సందర్శించిన రష్యా బృందం

## మంత్రి గంటాకు రష్యా బృందానికి ఘనంగా సన్మానం



పరవాడ: మండలం లోని జవహార్‌లాల్ నెహ్రు ఫార్మాసిటి ఉన్న రాంకీ సంస్థను సోమవారం రష్యా బృందం మరియు విద్యాశాఖమంత్రి గంటాశ్రీనువాసరావు సందర్శించారు.రాంకీ సంస్థ సియిఓ పిపి లాల్ కృష్ణ , ప్రెసిడెంట్ ఆప్ రిపబ్లిక్ తటర్స్థం రుస్తం మిన్నిఖనొవ్ బృందానికి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రుస్తం మిన్నిఖనొవ్ మాట్లాడుతూ రష్యాలోకూడ ఫార్మాసిటి ప్రాజెక్ట్ పెట్టడానికి ఆలోచనలో ఉన్నామని , అందువల్ల విశాఖ జిల్లా పరవాడ మండలం లో రాంకీ సంస్థ లో సియిటిపిని సందర్శించామన్నారు. అలాగే రాంకీ సియిఓ లాల్ కృష్ణ రాంకీ పార్మాసిటీ అబివృద్ది పై ప్రేజేంటేషన్ ఇచ్చారు. తరువాత రష్యాబృందం ను'మంత్రి గంటాను రాంకీ సంస్థ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాంకీ ఉద్యోగులు మరియు స్థానికనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్బవరంలో బంద్ విజయవంతం

## ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు




సబ్బవరం: సబ్బవరంలో బంద్ విజయవంతం మండల కేంద్రంలో సోమవారం వైసీపీ, వామపక్షాల ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా కోసం బంద్ నిర్వహించారు. మూడు రోడ్ల కూడలి నుండి జోడుగుళ్ళ వరకు, జోడుగుళ్ళ నుండి చోడవరం రోడ్డు, సాయినగర్ రోడ్డు వరకు ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేసుకుంటూ బంద్ నిర్వహించారు. రాష్ట్రం విడిపోయి నాలుగు సంవత్సరాలఘు కావస్తున్న నేటి వరకు ప్రత్యేక హోదా ఇవ్వక పోవడం చాలా విడ్డూరంగా వుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు దొంగాట ఆడుతున్నాయని, దీన్ని ప్రజలు కనిపెడుత 'న్నారని అన్నారు. తెలంగాణకు ఒక న్యాయం, ఆంధ్రాకు ఒక న్యాయం చేయడం మంచిది కాదన్నారు. ప్రత్యేక హోదా వలన ఆంధ్రా ప్రజలకు చాలా ఉపయోగాలున్నాయని అన్నారు. అనేక పరిశ్రమలు వస్తాయని, నేటి యువతకు ఉద్యోగాలు వస్తా యన్నారు. కొంతమంది ఎంపీలు రాజీనామాలు చేసి, నిరాహార దీక్షలు చేసినా వాళ్ళని దీక్షలను విరమింపచేయడం ఎంతవరకు సమంజసమని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎల్.కేశవరావు, టి.శేఖర్, పరవాడ వెంకటరమణ, ఎం.గౌరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హోదా సాధించేంత వరకు పోరు ఆగదు

## వైకాపా 40 వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి

కంచరపాలెం : రాష్ట్రానికి ప్రత్యేక హోదా తో పాటుగా విశాఖకు రైల్వే జోన్ సాదించే వరకు తమ పోరు ఆపబోమని వైకాపా 40 వ వార్డు అద్యక్షుడు గజ్జు వెంకటరెడ్డి అన్నారు. ఈ మేరకు రాష్ట్ర బందుకు వామపక్షాల పిలుపు మేరకు సోమవారం మర్రిపాలెం పరిసర ప్రాంతల్లో పలు వ్యాపార సముదాయాలను బ్యాంకులను మూయించి వేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లడుతూ కేంద్రం ఏపీకి ప్రత్యేక కేటాయించేందుకు తాత్సారం చేస్తుందని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం తీరుపై ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకం వ్యక్తమవు తున్న విషయన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక దాతో పాటుగా విశాఖకు రైల్వే జోన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వం తీరుని నిరసిస్తూ వార్డులో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా మైనారిటీ నాయకులు షేక్ బాబ్జి, రామారావు, సుశీలా, సత్య, ఝాన్సీ, రామలక్ష్మి, ఆది లక్ష్మి, విజయ్, శాస్త్రి, నగరాజు, పైడి రెడ్డి, భాను పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొనేందుకు శిక్షణను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ

విజయనగరం : మండలంలోని సారిపల్లి గ్రామంలోగల పోలీసు శిక్షణ కేంద్రంలో ఎఆర్ నుండి సివిల్ విభాగానికి బదలాయింపు (కన్వర్షన్) పొందిన కానిస్టేబుళ్ళుకు మూడు నెలల పాటు నిర్వహించే శిక్షణను జిల్లా అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ సోమవారం ప్రారంభించారు. ఈ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ, జిల్లా శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ అట్టాడ వెంకట రమణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ఎఆర్ విభాగానికి సివిల్ విభాగానికి నిర్వహించాల్సి విధులలో ఎంతో వ్యత్యాసం ఉంటుం దన్నారు. సివిల్ కానిస్టేబుళ్ళు ప్రజలతో నేరుగా సత్సంబంధాలను నెరుపుతూ, సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాల్సి ఉంటుం దన్నారు. అంతేకాకుండా, సివిల్ కానిస్టేబుళ్ళుకు చట్టాల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణానంతరం పోలీసు స్టేషన్‌లో తమకు అప్పగించిన విధులను, బాధ్యతలను ఒక చాలెంజ్‌గా స్వీకరించి విధులను నిర్వహించాలన్నారు. జిల్లా శిక్షణ కేంద్రం డిఎస్పీ సిహెచ్.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఈ శిక్షణలో నెల్లూరు, కృష్ణా, విశాఖ రూరల్, సిటీ, శ్రీకాకుళం, తూర్పు గోదావరి, విజయ వాడ సిటీ, ప్రకాశం, విజయనగరం, పశ్చిమ గోదావరి, రాజ మహేంద్రవరం సిటీకు చెందిన 161మంది కానిస్టేబుళ్ళు ఉన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి డిఎస్పీ సిహెచ్.వి. ప్రసాద రావు, సిఐ యు. శేఖరబాబు, రిజర్వు ఇన్స్‌పెక్టర్ రమేష్, ఎస్ఐలు వెంకటేశ్వర రావు, మురళి సంఘమేశ్వర రావు, పరంజ్యోతి, ప్రసాద్, ఆర్ఎస్ఐ మురళీకృష్ణ, పాల్గొన్నారు.


## ప్రకటన

మా క్లయింటు పాండిచ్చేరి స్టేట్, పాండిచ్చేరి, యానాం, వంతెన వీధి, డోర్ నెం.2-5-021రు, కా॥లు శ్రీ రొట్టా పరదేశరావు గారి కుమారులు శ్రీ రొట్టా గోవిందు, శ్రీ రొట్టా రమణలు మరియు కుమార్తెలు పిల్లి మంగాదేవి, పిల్లి లక్ష్మి, గ్రంధికుమారి వార్లు నాకు యిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్సు తండ్రిగారైన రొట్టా పరదేశరావు గార్కి తాళ్ళరేవు మండలం, ఉప్పంగల గ్రామంలో సర్వే నెం.149రు లో య.1.16ట్లు, య.1.15ట్లు మరియు మరికొన్ని ఆస్తులు వారి స్వార్జితపు ఆస్తులైయున్నవి. సదరు రొట్టా పరదేశరావుగారు సదరు స్వార్జితపు ఆస్తుల గురించి ఎటువంటి వీలునామాలు గాని, పత్రములు గాని వ్రాయకుండా ఇంటిస్టేట్‌గా ఆగస్టు, 2013లో కాలం చేసినారు. సదరు రొట్టా పరదేశరావుగారికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానంగా కలిగియున్నారు. రొట్టా పరదేశరావుగారి తదనంతరం వారి స్వార్జితపు ఆస్తులకు మా క్లయింట్స్ మరియు రొట్టా శ్రీనివాస్ వారసులమైయున్నారు. సదరు రొట్టా శ్రీనువాసు ఇటీవల పై తెల్పిన సర్వే నెం.149రులో య.1.16ట్లు, య.1.15ట్లున్నూ తనకు పూర్తి హక్కు ఉన్నది అని చెప్పి ఇతరులకు అమ్ముటకు, క్రియ అగ్రిమెంట్లు చేయుటకు ప్రయత్నములు చేయుచున్నట్లు నా క్లయింట్స్ ద్వారా నాకు తెలియవచ్చినది.

కావునా, యిందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై రొట్టా శ్రీనివాస్‌కు 1/6వంతు మాత్రమే హక్కుయున్నది. సదరు విషయమును కప్పిపుచ్చి ఎవరితో ఎటువంటి లావాదేవీలు గాని చేసిన అవి అన్నియు మా క్లయింట్స్‌ను బైండ్ చేయజాలవు మరియు సదరు కొనుగోలుదారులపై నా క్లయింట్స్ తీసుకొనబోవు యావత్తు చర్యలకు బాధ్యులై ఉంటారని యిందుమూలంగా తెలియజేయడమైనది. మరియు సదరు రొట్టా శ్రీనివాస్ పదేపదే నా క్లయింట్స్‌ను బెదిరించి సదరు రొట్టా పరదేశరావు గారి యాత్తు ఆస్తులను ఇతరులకు అమ్ముటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలియవచ్చినది. అటులు చేసిన యెడల నా క్లయింట్స్ భవిష్యత్తులో మీపై తీసుకొనబోవు క్రిమినల్ మరియు సివిలి చర్యలకు మీరు పూర్తి బాధ్యులై యున్నారని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది. రొట్టా శ్రీనివాస్ సదరు రొట్టా పరదేశిరావు గారి స్వార్జితపు ఆస్తుల గురించి ఎటువంటి లావాదేవీలు గాని క్రయ, విక్రయ అగ్రిమెంట్లుగాని చేసిన యెడల అవి నా క్లయింట్స్‌ను బైండ్ చేయజాలవని యిందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
పి.సూర్యశంకర్
పి.హెచ్.లక్ష్మణరావు,
అడ్వకేట్స్, కాకినాడ -03
సెల్ నెం:9441710239

స్థలం : కాకినాడ
తేది :16-04-2018

# ఇళ్లు కేటాయించాలని ఉపముఖ్యమంత్రిని కోరిన ఎ.పి.డబ్ల్యూ.జె.ఎఫ్



పెద్దాపురం : పెద్దాపురం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ విలేఖర్లు ఉపముఖ్యమంత్రి చినరాజప్పని పెద్దపురంపట్టణంలో కలిసి ఇళ్ళుకాని, ఇంటిస్థలాలు కాని కేటాయించాలని కోరారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దాపురం వచ్చిన ఆయనను కలిసి తమ కోరిక వినవించారు. ఆయన వెంటనే స్పందిస్తూ దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనితో విలేఖర్లు చినరాజప్పకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్కె మున్ని, అధ్యక్షులు మొల్లి సూర్యనారాయణ, అధ్యక్షులు అలమండ రమేష్, ప్రభుదాసు వీరబాబు, రాం, జ్యోతి, సూరిబాబు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతకాలు సాధించాలి
## మంత్రి మల్లాడి

యానాం: ప్రతీ క్రీడాకారుడు తాను ఎంచుకున్న ఆటలో నైపుణ్యాన్ని విమరింత పెంచుకొని జాతీయస్థాయి పతకాలు సాధించడం లక్ష్యంగా పెట్టుకోవాలిన పుదుచ్చేరి క్రీడలశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అన్నారు. పుదుచ్చేరి రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడాపోటీలలో ఈ యేడాది రెండు ఛాంపియన్‌షిప్‌లు, 84 పతకాలను యానాంకు తెచ్చిపెట్టిన్న వివిధ పాఠలల, కళాశాలకు చెందిన విద్యార్థులను మల్లాడి క్రిష్ణారావు ఘనంగా సత్కరించారు. స్థానిక వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సన్మాన వేడుకలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నిత్యం క్రీడాకారుడు వ్యాయమం చేస్తు ఫిట్‌నెస్ పెంచుకొని ప్రతిభను పెంచుకోవాలన్నారు. అనునిత్యం సాధనం చేయాలన్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తే పేరుతోపాటు భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి కాలేసాయి నాద్, శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల సహాయ ఆచార్యుడు కలైదాసన్, ఫిజికల్ డైరెక్టర్ పి. ప్రకాష్, వ్యాయమ ఉపాధ్యాయులు ఎన్. సుబ్బన్న, పి. సత్యనారాయణ, ఐవికె. మోహన్ బృందం పాల్గొన్నారు. సన్మానంతరం క్రీడా కారులకు మంత్రి విందుఏర్పాటుచేశారు.

# అత్యాచారాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టాలు అమలు చేయాలి



రావులపాలెం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా ఇంకా మహిళలపై అగాయిత్యాలు కొనసాగుతున్నాయని, చిన్నారి ఆసీఫాపై పైశాచికంగా ప్రవర్తించిన మానవ మృగాలను నడిరోడ్డుపై ఉరి తీయాలని గుంటూరు జిల్లా జడ్జి కంచర్ల విజయకుమారి అన్నారు. ఆదివారం స్థానిక కళా వెంకట్రావు విగ్రహం వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిపై కొవ్వొత్తులతో ఇటీవల కాశ్మీర్‌లో ఎనిమిదేళ్ళ చిన్నారి ఆసీఫాపై పైశాచికత్వానికి పాల్పడి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ ప్రజా సంఘాలు, పాత్రికేయులు, విద్యార్ధులు ప్లకార్డులు చేతబూని కొవ్వొత్తులతో మానవహారంగా ఏర్పడి ముక్తకంఠంతో నిరసన వ్యక్తం చేసారు. జాతీయ రహదారిపై అటుగా వెళుతున్న గుంటూరు జిల్లా జడ్జి కంచర్ల విజయకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజా సంఘాల నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ దేశ సాంప్రదాయం అత్యంత విలువలతో కూడుకున్నవని, స్త్రీలకు రాజ్యాంగం అన్ని రంగాల్లో అత్యున్నత స్థానం కల్పించిందని, ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడేవారిని నడిరోడ్డుపై ఉరితీయాలని వ్యక్తం చేసారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మానవత్వం మంట కలిపేలా స్త్రీలు, చిన్నారులపై జరుగుతున్న ఇటువంటి అత్యాచారాలను అరికట్టాలని, సమాజంలో ఇటువంటివి పునరావృతం కాకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో షేక్ అజహర్, ఫాదర్ ఇగ్నేషియన్, నక్కా ఐషయ్య, పోతుమూడి శేషారత్నం, మాకా రాజేంద్రన్, అంబటి కిషోర్, చిక్కం శివాజి నాయుడు, కొండేపూడి రామకృష్ణ, పాత్రికేయులు కుంపట్ల త్రిమూర్తులు, జాలాది సహదేవుడు, బిపిడి దత్తు, పమ్మి నరేష్, సాయి, భమిడిపాటి శ్రీనివాసరావు, ప్రసాద్, రాజేంద్రప్రసాద్, కొండేటి గంగాధర్, గంధ్రోతు సురేష్, శంకరం, కెవిబి సత్యనారాయణ, గంధ్రోతు సతీష్, దొండపాటి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ఆధ్వర్యంలో బంద్ విజయంతం

అమలాపురం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హెూదా కల్పించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అమలాపురంల సోమవారం బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భం గా పట్టణంలోని విద్యాసంస్థలు, వర్తక వాణిజ్య సంస్థలు, ఆర్టీసి, ప్రైవేటు వాహనాల యజ మాన్యాలు, ఆటో యూనియన్ నాయకులు, ఫోటో గ్రాఫర్స్ యూనియన్స్, సినిమా థియేటర్స్ ఈ బంద్‌లో పాల్గొన్నాయి. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా వైసిపి, జనసేన, సిపిఎం, సిపిఐ వివిధ ప్రజా సంఘాల నాయకులు శిభిరాలు ఏర్పాటు చేసి ఆందోళన నిర్వహించారు. అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ఎంపిలు ప్రత్యేక హెూదాకై అందరూ రాజీనామా చేయడమే కాకుండా ఆమరణ దీక్ష చేస్తూ ఆసుపత్రిపాలవడం జరిగిందని , దీంట్లో భాగంగా గానే రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలలో బంద్ పాటించి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులు ప్రత్యేక హెూదాకై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏ పిలుపు ఇచ్చినా తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా నాయ కులందరూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వాలని నినాదాలు చేస్తూ తమ నిరసనత తెలియజేశారు. అలాగే ఎపిడబ్ల్యుజె ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదాకై నిర్వహించిన కార్యక్రమంలో ఎపిడబ్ల్యు జె సీనియర్ నాయకులు ఎంఎన్‌వి ప్రసాద్, రోనాల్డ్, రంబాల సత్యనారాయణ, ఎండబ్ల్యుఎస్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో వైసిపి నాయకులు కుడుపూడి చిట్టబ్బాయి, చెల్లుబోయిన శ్రీనివాస రావు, మట్టపర్తి నాగేంద్ర, మద్దింశెట్టి ప్రసాద్, మేడిద రమేష్, చీకురుమెల్లి కిరణ్‌కుమార్, సిపిఐనాయకులు కె వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు యేడిద శ్రీను, ఆర్డీఎస్ ప్రసాద్, సూదా చిన్న, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు సమస్యపై కలెక్టర్‌తో భేటి

యానాం : అటవిపోలం ఫ్రెంచిఛానల్ కాలువకు త్రాగు నీరు కొరతపై పరిష్కరించేందుకు జిల్లాకలెక్టర్ కార్తికేయ మిశ్రాను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు కలిసి వివరించారు. గోదావరి కాలువలకు నీటి సరపర నిలిపివేత గడువు సమీపించే సమయంలో యానాంలోని రక్షిత మంచినీటి చెరువులో, వరి చేలుకు నీటి కొరతపై అధిక స్థాయిలో నీరు విడుదలచేయాలని వివరించారు. ఇప్పటికే చెరువులు నీరు లేక సమస్య జటిలమవుతుందని అలాగే పంటదశకు వచ్చే సమయంలో నీరు అందక వరిపోలాలు బీటలబారిన పడుతున్నాయని వాటిని నివారించేందుకు నీరు విడుదలచేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి సంబంధించిన ఫోటోలను కలెక్టర్‌కు చూపించారు. దీంతో కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు. ప్రజా పనుల శాఖ ఇఇ ఇ.రాందాసు, ఎ ఇ. మేడిసెట్టి శ్రీనివాసు, జెఇ వెంకన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురంలో 4 రింగ్ రోడ్డు సెంటర్లు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం అభివృద్ధి, సంక్షేమంలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూంశాఖ మంత్రివర్యులు చినరాజప్ప చైర్మన్ రాజా సూరిబాబురాజుల నేతృత్వంలో రోడ్లు వెడల్పు కార్యక్రమం త్వరితగతిన శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సామర్లకోట నుండి పాండవుల మెట్టవరకు పనులు ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగ పట్టణంలో ప్రధాన కూడళ్ళలో నాల్గు రింగ్ రోడ్లు నిర్మాణానికి రంగం సిద్ధంచేశారు. దర్గాసెంటర్, పాతబస్‌స్టాండ్ సెంటర్, మునిసిపల్ సెంటర్, పాండవుల మెట్ట సెంటర్, పాండురంగస్వామి దేవాలయం సెంటర్లను విస్తరణచేసి రింగ్‌రోడ్డు సెంటర్లుగా చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రోడ్లు భవనాల సూపరింటెండెంట్ ఇంజనీర్, సిఎస్ఎన్ మూర్తి, ఇఇ సత్యనారాయణ, డిఇ. ప్రకాశ్‌రావు, సిబ్బంది కమీషనర్ శేషాద్రి, ఎఇ , సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# బాబు కొంగ జపం...దొంగ నాటకాలు

కాకినాడ:తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో ఏపీ బంద్ విజయవంతమైంది కాకినాడ బస్ డిపో ఎదుట వామ పక్ష నేతలు జనసేన ,వైసీపీ, ఇతర ప్రజా సంఘాల నాయకులు బైఠాయించారు కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న కేంద్రం స్పందించకపోవడం దారుణమని మేలు కలుగుతుందని ప్రజలు ఆశించారని తెలిపారు కానీ ఐదు కోట్ల ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేసాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి బాబు కొంగజపం చేస్తూ దొంగ నాటకాలు ఆడుతున్నారని ఇంక ఆయన ఆటలు కొనసాగవన్నారు

# మారేడుమిల్లిలో బంద్ ప్రశాంతం

కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లిలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన బంద్ పాక్షికంగా జరిగింది వైసీపీ, సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు వైకాపా మండల అధ్యక్షుడు సత్తి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు పాఠాశాలలు, బ్యాంకులను, దుకాణాలను మూసి వేయించారు ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి ఇదే అదనుగా చేసుకుని ఆటో చోదకులు ప్రయాణికుల నుంచి అధిక చార్జీలను వసూలు చేశారు ఎంపీపీ కుండ్ల సీతామహాలక్ష్మీ ఎంపీటీసీ గొర్ల అనిల్ ప్రసాద్,నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

# అనంతగిరిలో బంద్ సంపూర్ణం

అనంతగిరి: మండలకేంద్రం అనంతగిరిలో ఈరోజు ప్రత్యేక హోధా విశాఖపట్నం రేల్వేజోన్ ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తామని చెప్పిన హామీలు అన్ని ఇవ్వాలని వైయస్సార్ పార్టీ సీపీఎం పార్టీల పిలుపుమేరకు బంద్ సంపూర్ణంగా ఎటువంటి అవాంచనీయ సంఘటనలూ లేకుండా ప్రశాంతంగా జరిగినది గిరిజన సంఘంనాయకులు మొసియ నాగులు ఆద్వర్యంలో బంద్ జరిగినది. ఈ కార్యక్రమములో సీపీయం నాయకులు గంగరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అన్నింటి లోను విఫలమైనాయని అన్నారు. ఈ కార్యక్రమమునకు శాసనసభ్యులు కుంభా రవిబాబు అనంతగిరి మాజీ జడ్పీటీసీ సభ్యుడు దూరు గంగన్నదొర సుబ్బారావు కొండలరావు వైయస్సార్ పార్టీ మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పులో హోదా బంద్ విజయవంతం

కాకినాడ : రాష్ట్రనికి ప్రత్యేక హోదా ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ ప్రత్యేకహోదా సాధన సమితి పిలుపుమేరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన బంద్ తూర్పుగోదావరిజిల్లాలో విజయవంతం అయ్యింది.వామపక్షాలు ,వైఎస్సార్ సీపీ ,జనసేన సభ్యులు బృందాలుగా ఏర్పాడి బంద్ విజయవంతం అయ్యేం దుకు కృషిచేసారు. తెల్లవారుజాము నుండి సిపిఐ,సిపిఎం ఆధ్వర్యంలో కాకినాడ ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు చేరుకొని ఆందోళన నిర్వహించారు.అలాగే ప్రింట్ అండ్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సంఘాలు రాష్ట్ర బంద్‌కు మద్దత్తుగా పెద్దఎత్తున పాల్గొని నిరసనలు తెలిపారు.జిల్లాలోని తొమ్మిది ఆర్‌టిసి డిపోలవద్ద నాయకులు ఆందోళన చేసారు. ఫలితంగా తొమ్మిది డిపోల పరిధిలో 672 బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. బంద్ ఫలితంగా ఆర్‌టిసి రూ1కోటి ఆదాయం కోల్పోయింది. దూరప్రాంత సర్వీసులు కూడి నిలిచిపోయాయి. అలాగే బంద్ నిర్వహిస్తున్న నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ,వాణిజ్యసంస్థలు, పరిశ్రమలు బ్యాంకులు,థియేటర్‌లు మూయించి వేసారు. బంద్ కారణంగా ప్రభుత్వ కార్యాలయాలు బోసిపోయాయి.జిల్లాలోని 575బ్యాంకు శాఖలలు మూతపడి సుమారు రూ.500కోట్లు వాణిజ్యలావాదేవిలు నిలచి పోయాయి. రెండు రోజులుగా బ్యాంకు సెలవులు కావడం, మూడవ రోజు బంద్ కారణంగా ఎటియంలు పనిచేయక, చేతిలో నగదులేక ప్రజలు నగదుకొరకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంద్ కారణంగా జిల్లా కేంద్రం కాకినాడ కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమం జరుగలేదు. ఆర్‌టిసి బస్సులు లేక ప్రజలు ఆటోలో, ప్రయివేటు వాహనాలను ఆశ్రయించి తమ ప్రయాణాలను కొనసాగించారు. బంద్‌లో భాగంగా జాతీయ రహదారులను దిగ్భందించడంతో తుని వద్ద వేలాది వాహనాలు నిలిచిపోయాయి అఖిలపక్ష నేతలు జిల్లా కేంద్రంకాకినాడ ,మండల కేంద్రాలు,పట్టణ గ్రామాణ కేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి ధర్నాలు చేసారు.ఇదిలా ఉండగా తెలుగుతమ్ముళ్ళు మాత్రం హోదా బంద్‌కు దూరంగా ఉన్నారు.

# దుగ్గుదురులో బుద్ధ విహార్ ప్రారంభోత్సవ బ్రోచర్ విడుదల

కాజులూరు : దుగ్గుదురు గ్రామంలో ఈ నెల 30న బుద్ధవిహార్ ప్రారంభించనున్న నేపథ్యంలో బ్రోచర్‌ను విడుదలచేశారు. స్థానిక త్రిరత్న బౌద్ధ ధర్మ సంఘం అధ్యక్షుడు పాలుగుమాటి నరసింహమూర్తి మాస్టార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్టా అప్పారావు స్థానిక ఎంపిటిసి సభ్యురాలు దంగేటి పద్మ, వైఎస్ఆర్ సిపి నేత దంగేటి అరుణ్ కుమార్, నూకరావులు తొలి బ్రోచర్‌ను విడుదల చేశారు. మనో వికాసానికి సమాజ అభివృద్ధికి ప్రపంచ శాంతికి బౌద్ధ ధర్మమే శరణ్యమని అంబేద్కర్ భావించి ఆచరించారన్నారు. ఆయన ఆశయ సాధనలో భాగంగా బౌద్ధ ధర్మప్రచారం కోసం దుగ్గుదురు గ్రామంలో బుద్ధ విహార్ ప్రారంభిస్తున్నట్లు వక్తలు పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా అందరూ బుద్ధ విహార్ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో పోతురాజు భీమరావు, పి. శ్రీనివాసరావు, కాశిరవి, మూడికి నాగేశ్వరరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ప్రశాంతం

పెద్దాపురం : ప్రత్యేక హెూదా సాధన ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు పెద్దాపురం పట్టణంలో బంద్ ప్రశాం తంగా జరిగింది. వైకాపా, జనసేన, సిపిఎం, సిపిఐ పార్టీలు బంద్‌లో పాల్గొని తమ నిరసన తెలిపారు. అయితే తేదేపా మాత్రం ప్రత్యేక హాదాసాదన కొరకు ప్రత్యేకమైన మద్ధతు నిరసన ప్రకటించడం చర్చనీయాంశమైంది. ఈ సంద ర్భంగా పట్టణ మునిసిపల్ చైర్మన్ రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ ప్రత్యేక హెూదా సాధన కొరకు జరుగుతున్న బంద్‌కు తాము పరోక్షంగా మద్ధతు ప్రకటిస్తున్నామని బంద్ ప్రశాంతంగా జరగడానికి తమ పార్టీ సహకరిస్తుం దని అన్నారు. పట్టణంలో ప్రభుత్వ కార్యాల యాలు యధావిధిగా నిర్వహించారు. బ్యాంకు లు, హెూటళ్ళు బంద్ పాటించలేదు. అయితే ప్రతిసోమవారం పట్టణంలో వ్యాపారసంస్థలకు సెలవుదినం కావడంతో ప్రత్యేక హెూదాకై వ్యాపారసంస్థలు మూసి వేయలదన్న అభిప్రా యం ప్రజలు విలిబుచ్చుతున్నారు.

# ఏపీకి ప్రత్యేక హోదా కోసం వైసీపీ, జనసేన ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో హోదా సాధన సమితి పిలుపునకు రాష్ట్ర బంద్‌కు మద్దతుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తల ఆద్వర్యం లో సోమవారం బంద్ నిర్వహించారు. ఇందులో భాగంగా బ్యాంకులు, స్కూల్స్, కాలేజీలు మరియు వ్యాపార వాణిజ్య సముదాయాలు మూయించివేయడం జరిగింది. ప్రత్యేక హోదా, బడ్జెట్‌పై కేటాయింపుల్లో అన్యాయం జరిగిందం టూ వైసీపీ కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు సత్యదేవుని తొలి పావంచా వద్ద బైటాయించి నిరసనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా, బివిస్వీ.ప్రసాద్, సరమర్ల.మధుబాబు, మోషే రావు, బత్తుల.రవికుమార్, జనసేన కార్యకర్త మామిడాల.లోకేష్ మాట్లాడుతూ బిజేపీ, టిడిపీ ప్రభుత్వాలు కలసి రాష్ట్రానికి తీరని అన్యాయము చేసారని, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆంధ్ర ప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాయవరపు .భాస్కం రావు, కొండపల్లి.అప్పారావు, దడాల.సతీష్, తాడి.సత్యనారాయణ, ఎ.వెంకటరమణ,గణేశు ల.బాబ్జి, కొల్లు.చిన్న, కొల్లు.గణేష్, కాంధ్ర.కొండ రాజు, కొండి.ప్రకాష్. అమలాపురం.సత్తిబాబు, ఇందుగబల్లి.సత్తిబాబు, బండారు. అర్జునరావు, మెరపల.చంద్రరావు, చల్లా.ప్రసాద్, నవుడు.శ్రీను, వై.రామకృష్ణ మరియు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలమూరు బంద్ జయప్రదం



ఆలమూరు : ప్రత్యేక హోదా సాధన లక్ష్యంగా ప్రత్యేక హోదా సాధన సమితి పిలుపు మేరకు ఆలమూరు మండంలో వైయస్సార్‌సిపి, జనసేన, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయాలు, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలు స్వయంగా మూసివేసి బంద్‌కు మద్ధతునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్‌సిపి రాష్ట్ర నాయకులు చల్లా ప్రభాకరరావు, చల్లా నానాజీ, జనసేన నాయకులు, సంగిత సాయిగుణరంజన్, తాళ్ళ డేవిడ్, తోట వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కె.రామకృష్ణ, పి.శ్యామ్, జి.ఆనంద్ తదితరులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేకహోదా నినాదంతో స్తంభించిన పిఠాపురం




పిఠాపురం : ప్రత్యేకహోదా నినాదంతో చేపట్టిన బంద్ కాకరణంగా పిఠాపురంలో వ్యవస్థ స్థంబిం చింది. అఖిల పక్షం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బంద్‌లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొన్నారు. వైయస్సార్‌సిపి నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, జనసేన నియోజకవర్గ నాయకులు ఎమ్.జగధీష్ చంద్రవాసు, సిపియం నాయకులు కూరాకుల సింహాచలం, కరణం విశ్వనాధం, సిపిఐ నాయకులు కుంచే అంజి బాబుల ఆధ్వర్యంలో భారీ మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అలాగే కాకినాడ నుంచి వెళుతున్న ఆర్టీసి బస్‌లు ఆపి ప్రయాణీకులను దించి టైర్లలో గాలి తీసేసారు. పెట్రోలు బంకులు ముయించేసారు. జనసేన నాయకు లు జగధీష్ చంద్రవాసు మాట్లాడుతూ జనసేన అధినేత ప్రశ్నించే వరకు హోదా అనే పదాన్ని తెలుగుదేశం పార్టీ మరిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండేపల్లి బాబి, నాయకులు బొజ్జా రామయ్య, బోను దేవా, ఉలవల భూషణం, ముమ్మిడి శ్రీను, జనసేన నాయకులు సూరవరపు సురేష్, సూరవరపు మునేశ్వరరావు, బాలిపల్లి రాంబాబు, బాలిపల్లి అనిల్, పల్లికల సునిత్ (బబ్లు), కె.భవాని శంకర్, రాజా, కొమ్మినీడి రాజేంద్ర, అల్లవరపు నగేష్, యాంధ్ర శ్రీ వీర వెంకట సునీల్ కుమార్, కృష్ణకుమార్, ఐ.వి.ఆర్. మణికంఠ, వి.స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# హోదా నిరసన




మొదటి పేజీ తరువాయి :

పరిమితమయ్యాయి.

### ట్రాఫిక్ నిలిచిపోయింది. శ్రీకాకుళం జిల్లాలో..

ప్రత్యేక హోదా కోసం చేపట్టిన రాష్ట్ర బంద్

శ్రీకాకుళం జిల్లాలో ప్రశాంతగా కొనసాగుతోంది. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్నిఆర్టీసీ డిపోలతో పాటు ప్రధాన కూడళ్లలో తెల్లవారుజాము నుంచే పోలీసులు మోహరించారు. పలాస, టెక్కలి, పాలకొండ డిపోల నుంచి బస్సులను బయటకు వెళ్లకుండా నిరసనకారులు అడ్డుకున్నారు. శ్రీకాకుళం బస్‌స్టేషన్ వద్ద వైకాపా నేత తమ్మినేని సీతారాం, సీపీఎం, సీపీఐ జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, నరసింహులుతో పాటు మరికొందరు కార్యకర్తలు బస్సులను అడ్డుకొని నిరసన చేశారు. అనంతరం నగరంలో ర్యాలీ నిర్వహించి డే అండ్ నైట్ కూడలి వద్ద మానవహారం చేపట్టారు. జిల్లా తపాలాశాఖ ప్రధాన కార్యాలయానికి వెళ్లి తాళాలు వేయించారు. అక్కడ నుంచి ఏడు రోడ్లుకూడలిలో నిరసన చేపట్టారు. పలాసలో బంద్ ప్రభావం పూర్తిగా ఉంది. టెక్కలి పాత జాతీయ రహదారిపై నిరసనకారులు బైఠాయించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.

### రాష్ట్ర బంద్ బిజెపికి చెంపపెట్టు విశాఖలో..

ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, విభజన చట్టం హామీలు అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసగించిన కేంద్ర బిజెపి ప్రభుత్వ వైఖరికి నిరసనగా, రాష్ట్రంలో ప్రత్యేక హెూదా ఉద్యమాలు, బంద్‌లు చేయొద్దన్న తెలుగుదేశం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోమవారం రాష్ట్ర వ్యాపితంగా బంద్‌కు సిపిఎం, సిపిఐ, జనసేన, వైసిపి, కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీలు బంద్‌కు పిలుపునిచ్చి విషయం తెలిసినదే అని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కార్యదర్శి గంగారావు పేర్కొన్నారు.

బస్సులు రోడ్డు ఎక్కకుండా వామపక్షపార్టీలు నిరసన :

ఉదయం 5 గంటల నుండే మద్దిలపాలెం ఆర్టీసి బస్ డిపో వద్ద సిపిఎం, సిపిఐ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున ఆందోళన ప్రారంభించారు. ఆర్టీసి బస్సులు రోడ్డుపైకి ఎక్కకుండా రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులంతా బస్సులు రోడ్డుపైకి తీయలేక బంద్‌కు సహకరించాల్సి వచ్చింది. అనంతరం రోడ్డుపై అత్యవసర సర్వీసులు మినహా మిగిలిన వాహనాలన్నీ నేషనల్ హైవే ఆపివేయడంతో ట్రాఫిక్ స్తంబించింది.

భారీ ప్రదర్శన :

నరేంద్రమోడీ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు చాలా చేశామని చెప్పడాన్ని సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు బి.గంగారావు, ఎం.పైడిరాజులు తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ సమావేశాల్లో కూడా అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చినా వాటిని లెక్కచేయకుండా పార్లమెంట్ సమావేశాలను వాయిదాలు వేసిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలను చిన్నచూపుగా చూస్తోందన్నారు. రాష్ట్ర విభజన హామీలు, ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పి మాట మార్చి దొంగనాటకాలు ఆడుతోందన్నారు. చంద్రబాబు కూడా స్థిరంగా లేడని, ఒకసారి హెూదా, ఇంకోసారి ప్యాకేజీ అంటూ కాలం వెళ్లబుచ్చారు. ఇప్పుడు ఉద్యమాల్లో ఎక్కడ వెనుకబడిపోతామోనని పెద్ద పెద్ద ఆందోళనలు చేయకండి, చిన్న చిన్న పోరాటాలు, ప్రజలు రోడ్డుపైకి రాకుండా పోరాటాలు చేయండని చెప్పడం చాలా దుర్మార్గం. మోడీ, బాబుల దొంగనాటకాలకు వ్యతిరేకంగా ఈ రాష్ట్ర బంద్ చేపట్టినట్లు తెలిపారు.

మద్దిలపాలెం సెంటర్ నుండి సిపిఎం, సిపిఐ, ఆంధ్ర చైతన్య పార్టీలు కలిసి ఇసుకతోట వరకు వెళ్ళి తిరిగి మద్దిలపాలెం, రామాటాకీస్, ఆశీలమెట్ట మీదుగా కాంప్లెక్సు వరకు భారీ ప్రదర్శన జరిగింది.

ఈ ప్రదర్శనలో సిపిఎం నాయకులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, వి.కృష్ణారావు, ఎ.అప్పారావు, పి.అప్పారావు, కె కుమారి, పి.వెంకటరావు, ఎ.సింహాచలం, వి.నరేంద్రకుమార్, నాగరాజు, రాజు, ప్రియాంక, నాయుడు, సురేష్ తదితరులు నాయకత్వం వహించారు.

### నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు విజయనగరం జిల్లాలో..

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు డిమాండ్ పై అఖిలపక్షం ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు విజయనగరం జిల్లావ్యాప్తంగా బంద్ కొనసాగుతోంది. వైకాపా, సీపీఐ, సీపీఎం, జనసేన పార్టీలు బంద్ లో భాగంగా ఆందోళన చేపట్టాయి. ఉదయం నుంచే నేతలు జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ముందు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. అఖిల పక్షం ఆందోళన కారణంగా జిల్లాలోని నాలుగు డిపోల్లో ఆర్టీసీ బస్సులు నిలిచిపోయాయి. విజయనగరం, శృంగవరపుకోట, సాలూరు, పార్వతీపురం డిపోల ముందు అఖిలపక్ష పార్టీలు నిరసన చేపట్టడంతో 450బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన బస్సులను సైతం డిపోల్లోనే నిలిపివేశారు. దీంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. విజయనగరంలో అఖిలపక్ష నాయకులు ప్రైవేటు వాహనాలను సైతం అడ్డుకున్నారు. ప్రత్యేక హోదా డిమాండ్ కోసం చేపట్టిన బంద్ కు అందరూ సహకరించాలని., కేంద్రంపై ఒత్తిడి పెంచేలా బంద్ లో భాగస్వామ్యులు కావాలని వాహనచోదకులను విజ్ఞప్తి చేశారు. బంద్ నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ గట్టి బందోబస్తు నిర్వహిస్తోంది.

### ప్రశాంతంగా జరిగిన బంద్ తూర్పుగోదావరి జిల్లాలో...

తూర్పుగోదావరి జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ప్రధాన నగరాలైన రాజమహేంద్రవరం, కాకినాడతో పాటు కోనసీమలోనూ బంద్ ప్రభావం సంపూర్ణంగా ఉంది. వైకాపా, జనసేన, వామపక్షాల నాయకులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొని ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. అమలాపురం, రాజోలు, రావులపాలెం డిపోల నుంచి బస్సులు కదలకుండా ఆందోళనకారులు అడ్డుకున్నారు. అమలాపురంతో పాటు కోనసీమలో దుకాణాలు, విద్యాసంస్థలన్నీ మూతపడ్డాయి. అమలాపురంలో చేపట్టిన ఆందోళనలో మాజీ మంత్రి, వైకాపా నాయకుడు పినిపే విశ్వరూప్ పాల్గొన్నారు.

### స్వచ్ఛందంగా పాల్గొన్న జనం పశ్చిమగోదావరి జిల్లాలో..

పశ్చిమగోదావరి జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. జంగారెడ్డిగూడెంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైకాపా, జనసేన వామపక్ష నాయకులు బస్సులను అడ్డుకుని ఆందోళన చేశారు. దీంతో డిపోలో 80 బస్సులు పూర్తిగా నిలిచిపోయాయి. దుకాణాలు, పెట్రోలు బంకులు మూతపడ్డాయి. ప్రైవేటు పాఠశాలలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఎలాంటి అల్లర్లు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బంద్‌తో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

### ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు నినాదాలు కృష్ణా జిల్లాలో..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా మచిలీపట్నంలో బంద్ కొనసాగుతోంది. ప్రత్యేక హోదా సాధన సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా తెదేపా మినహా అన్ని పార్టీలు బంద్‌లో పాల్గొన్నాయి. పట్టణంలోని పెట్రోల్ బంకులు, దుకాణాలు మూతపడ్డాయి. ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే పరిమితమయ్యాయి. జగ్గయ్యపేటలో ఆర్టీసీ డిపో ఎదుట నాయకుల ఆందోళన నిర్వహించారు. బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నూజివీడులో తెల్లవారుజాము నుంచి వైకాపా నేతలు, వామపక్షాల నేతలు ఆర్డీసీ బస్‌డిపో ముందు బైటాయించి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ నినాదాలు చేశారు.

### వెల్లువెత్తిన నిరసన హెూరు నెల్లూరు జిల్లాలో..

ప్రత్యేక హోదా కొరుతూ నెల్లూరు జిల్లాలో తెల్లవారు జాము నుంచీ నిరసనలు హోరెత్తాయి. వామపక్ష పార్టీల నాయకులు ముందుగా రోడ్లమీదకు వచ్చారు. వైకాపా, జనసేన కార్యకర్తలు జిల్లాలో పలు చోట్ల నిరసనలు తెలిపారు. నెల్లూరు నగరంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద వామపక్ష పార్టీ నేతలు ధర్నా చేపట్టారు. డిపోలో నుంచి బస్సులను రానివ్వకుండా అడ్డుకున్నారు. దీంతో బస్సులు డిపోలకే పరితం అయ్యాయి. బంద్ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. ఆత్మకూరులో ఆర్డీసి బస్టాండ్ వద్ద వామపక్షాల నేతలు రోడ్డుపై బైటాయించి వాహనాలను అడ్డుకున్నారు. మరోవైపు పట్టణంలోని విద్యా, వ్యాపార సంస్థలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్‌కు మద్దతు పలికాయి. ఆర్టీసి బస్సులు డిపోకే పరిమితమయ్యాయి.పట్టణంలో ప్రత్యేక హోదా నినాదాలతో పలు పార్టీలు ర్యాలీలు నిర్వహించారు.

### బంద్ విజయవంతానికి సహకరించిన పార్టీలు కడప జిల్లాలో..

ప్రత్యేక హోదా కోరుతూ కడప జిల్లాలో బంద్ కొనసాగుతోంది. తెల్లవారు జామున 4 గంటల నుంచే వైకాపా, వామపక్ష, జనసేన పార్టీలు బంద్ చేపట్టాయి. ఆర్టీసీ బస్టాండ్‌ల నుంచి బస్సులను కదలకుండా పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. బంద్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా 8 డిపోల పరిధిలో 850 బస్సులు నిలిచిపోయాయి. రాయచోటిలో వైకాపా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. మైదుకూరులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. సీపీఐ, సీపీఎంతో పాటు జనసేన కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. నాలుగురోడ్ల కూడలిలో పార్టీ పతాకాలు చేతపట్టుకుని వాహన రాకపోకలను స్తంభింపజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోదా కోసం నినదించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విభజన హామీలను అమలు చేయాలని, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేశారు. బద్వేలులో ఆర్టీసీ డిపోలోని 74 బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. ఉదయం ఆరుగంటల సమయానికి 20 బస్సులు వెళ్లాల్సి ఉండగా ఒక్క బస్సు కూడా కదలలేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. బస్సులు తిరగకపోవడంతో బస్టాండు నిర్మానుష్యంగా మారింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ప్రధాని మోదీకి నిరసనగా ర్యాలీ అనంతపురం జిల్లాలో..

అనంతపురం జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ప్రత్యేక హోదా సాధన కమిటీ పిలుపు మేరకు ప్రతిపక్ష, వామపక్ష పార్టీల నేతలు బస్ డిపోల ఎదుట బైఠాయించి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఆందోళనలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో 960 బస్సులు డిపోల నుంచి బయటికి రాలేదు. బంద్ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష, వామపక్ష పార్టీల నేతలు నినాదాలు చేశారు. తెలుగు ప్రజలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా మోసం చేస్తోందని ఆయా పార్టీల నేతలు విమర్శించారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఆందోళనకారులు అనంతపురం నగరంలో బస్టాండు నుంచి శ్రీకంఠం కూడలి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ప్రత్యేక హోదా ప్రకటన చేసే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని సీపీఐ, సీపీఎం, వైకాపా, కాంగ్రెస్, జనసేన పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### వామపక్షాల ధర్నాలతో దద్దరిల్లింది కర్నూలు జిల్లాలో..

ప్రత్యేక హోదా కోసం చేపట్టిన రాష్ట్ర బంద్ కర్నూలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతోంది. తెల్లవారుజాము నుంచే వామపక్ష, వైకాపా నేతలు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులన్నీ డిపోలకే పరిమితం కాగా... పాఠశాలలకు ముందుగానే సెలవు ప్రకటించారు. ఈ రోజు జరగాల్సిన పరీక్షలన్నీ వాయిదా వేశారు. బంద్ సందర్భంగా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. డోన్‌లో ఉదయం 3గంటల నుంచి బంద్ మొదలైంది. సీపీఐ, సీపీఎం, వైకాపా, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా మనహక్కు అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డోన్ ఆర్టీసీ డిపో ఎదుట బైటాయించారు. డిపోలో నుంచి బస్సులు బయటికి రాకుండా అడ్డుకున్నారు. నరేంద్ర మోడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. నరేంద్ర మోదీ బచావో, ప్రత్యేక హోదా మనహక్కు అంటూ నినాదాలు చేశారు. నంద్యాలలో ఉదయం నుంచి అఖిలపక్ష పార్టీల నాయకులు బంద్ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదుట రహదారిపై ధర్నా చేశారు. ప్రత్యేక హోదా ఇవ్వడంలో కేంద్రం తీరుపై ప్రజలు గమిస్తున్నారని తెలిపారు. బంద్ సందర్భంగా ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ఆదోనిలో ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ బస్టాండ్ ఎదుట వామపక్ష, వైకాపా, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.



## రావికమతంలో బంద్ పాక్షికం

రావికమతం : రావికమతం మండలంలో బంద్ పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచి వివిధ పార్టీల నాయకులు ద్విచక్ర వాహనాలపై తిరుగతూ బంద్ చేపట్టారు. అలాగే తెరచి ఉన్న షాపులను దగ్గరుండి మూయించారు. ఈ సందర్భంగా వైసిపి మండల అధ్యక్షులు కంచిపాటి జగన్నాధరావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి ప్రత్యేక హోదా కోసం నినాదాలు చేశారు. అలాగే సిపిఎం నాయకులు గోవిందరావు తదితరులు కూడా ఎర్రజెండాలు చేతిపట్టు ప్రత్యేక హోదా బంద్ నిర్వహించారు.

## రోలుగుంటలో బంద్ పాక్షికం

రోలుగుంట : రోలుగుంటలో ప్రత్యేక హోదా కోసం సిపిఎం, సిపిఐ, వైయస్సార్ పార్టీలు ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. తెరచి ఉన్న దుకాణాలను దగ్గరుండి మూయించారు. తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలను సైతం నాయకులు మూసివేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు మడ్డు అప్పలనాయుడు, కొమరవోలు సర్పంచ్ గొర్లె చెల్లమ్మనాయుడు, జగ్గంపేట మాజీ ఎంపిటిసి నక్కా వెంకటరమణ, జానకిరాంపురం నాయకులు వెంకటరమణ, చెట్టుపల్లి వెంకటరమణ, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి పాల్గొన్నారు.


## పెదపల్లిలో కొనసాగుతున్న144 సెక్షన్

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీలోని పెదపల్లి వార్డులో ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న వివాదం కారణంగా 144 సెక్షన్ కొనసాగుతుంది. ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామంలోని ప్రధాన జంక్షన్లు, ప్రార్ధనా మందిరాలకు వెళ్లే ప్రధాన వీధుల్లోను సిసి కెమెరాలను పోలీసులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే రెండు సార్లు ఆర్డీవో సూర్యకళ ఇరువర్గాలకు చెందిన ప్రతినిధులతో గ్రామసభలను నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రామంలో ఈ నెల 3వ తేదీ నుంచి 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రధాన వీధులు, జంక్షన్‌లో ఆరు సిసి కెమెరాలు వరకూ ఏర్పాటు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై రాము తెలిపారు.

## కేడిపేటలో ప్రత్యేక హోదా బంద్ పాక్షికం

గొలుగొండ : మండలంలో కేడిపేట, చోద్యం, గొలుగొండ, జోగుంపేట గ్రామంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌లో సిపిఐ, సిపిఎం, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏఎల్‌పురం నుండి జోగుంపేట వరకూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నల్లబెల్లి శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎల్‌వి.రమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మేకా సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సాపిరెడ్డి నారాయణమూర్తి, సిఐటియు మండల నాయకులు ఆర్‌వి.నాయుడు, జనసేన పార్టీ గుడివాడ లక్ష్మణ్, పాతాళ శివ, ఎర్రాప్రసాద్, కొత్తురు శివ, వైసిపి మండల నాయకులు లగుడు మురళీ, చింతల బుల్లిప్రసాద్, పైల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా కోరుతూ వైసిపి జీపుజాత




కొయ్యూరు : ప్రత్యేక హోదా కోరుతూ ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు వైయస్సార్ పార్టీ పాడేరు నియోజకవర్గ నాయకులు ఉల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ జీపు జాత కొయ్యూరు నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ చేశారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, వైయస్సార్ పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉల్లి సత్యనారాయణ, సుమర్ల సూరిబాబులు మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం వైయస్‌జగన్ ఎనలని పోరాటం చేస్తున్నారన్నారు. ప్రత్యేక ప్యాకేజీ చాలని చెప్పి ఇప్పుడు మాట మర్చిన టిడిపి నేతల మాటలను ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వైయస్సార్ నాయకులు మల్లేశ్వరరావు, రాజేష్, సత్తిబాబు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.






# మీ వ్యాపార అవకాశాలు మావి

- ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల ద్వారా లబ్ధిపొందుదాం
- విశాఖలో పర్యటించిన తతార్‌స్తాన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్
- జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ, రాంకీ, అరబిందో కంపెనీల సందర్శన
- నోవోటెల్ హొటెల్‌లో ప్రభుత్వ అధికారులు, కంపెనీల ప్రతినిధులతో ద్వైపాక్షిక చర్చలు
- పలు రంగాల్లో వాణిజ్యం, పెట్టుబడులకై ఎపిఇడిబి తతార్‌స్తాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఒప్పందాలు
- మరో ప్రైవేట్ కంపెనీతో ఒప్పందం
- విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన మంత్రి గంటా, ఇన్‌చార్జి కలెక్టర్ జి. సృజన

విశాఖపట్నం: మీ వ్యాపార అవకాశాలు మావి.. ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల ద్వారా లబ్ధిపొందుదాం అని రష్యన్ ఫెడరేషన్ తతార్ స్తాన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రుస్తం మిన్నీఖన్నోవ్ అన్నారు. సోమవారం విశాఖ నగరంలో పలు ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఉదయం 6.50 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆవయన కు రాష్ట్ర మానవ వనరుల అభివద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి నేరగా ఆయన మంత్రి గంటా శ్రీనివాసరావుతో కలసి పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీని, రాంకీ, అరబిందో ఫార్మా కంపెనీలను ఆయన సందర్శించారు.

జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.పి.లాల్ కృష్ణ ఫార్మాసిటీ ప్రాముఖ్యతను, ప్రాధాన్యతలను తతార్‌స్తాన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రుస్తం మిన్నీ ఖన్నోవ్‌కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద ఫార్మసిటీ ఇదేనని, ఫార్మాసిటీ ఏర్పాటు, అభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సాంకేతికత వినియోగము, మానవ వనరుల వినియోగము, ఆర్ అండ్ డి, మందుల ఎగుమతి తదితర అంశాలను వివరించారు. ఫార్మాసిటీ 5 గ్రామాలలో విస్తరించి ఉందని, ప్రభుత్వం ఫార్మాసిటీ ఏర్పాటుకై అవసరమైన భూమిని అతి తక్కువ ధరకు అందించిందని, ఎన్నో ఇంసెంటివ్‌లను కూడా అందించిందని అన్నారు. జిల్లాలో 25 ఇంజనీరింగ్ కళాశాలలు కూడా ఉన్నాయన్నారు. ఫార్మాసిటీలో మందుల ఉత్పత్తులతో పాటు ఆర్ అండ్ డి కూడా ఉందన్నారు. త్వరలో ఇంక్యుబేషన్ సెంటర్ కూడా ఏర్పాటు కాబోతోందన్నారు. 87 దేశాలలో 70 శాతం మంది రోగులు ఇక్కడ తయారవుతున్న మందులను వాడుతున్నారని తెలిపారు. ఇటువంటి ప్రాజెక్టులను ఆఫ్రికాలో ఏర్పాటు చేశామని, బంగ్లాదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా తతార్‌స్తాన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రుస్తం మిన్నీఖన్నోవ్ మాట్లాడుతూ మీ వ్యాపార అవకాశాలు మావి, ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల ద్వారా తాము ఆంధ్రప్రదేశ్ కూడా లబ్ధిపొందుతాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



### ద్వైపాక్షిక చర్చలు.. ఒప్పందాలు..

ఆంధ్రప్రదేశ్ ఎకనామికల్ డెవలప్‌మెంట్ బోర్డ్, సిఐఐ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నోవోటెల్ హొటల్‌లో నిర్వహించి ద్వైపాక్షిక చర్చలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు రంగాల్లో వాణిజ్యం చేసేందుకు పెట్టుబడులు పెట్టేందుకు తతార్‌స్తాన్ రిపబ్లిక్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎంతో ఉత్సుకతను చూపుతున్నారన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిదినెల్‌వో ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే మంచి గుర్తింపు పొందింది అనేందుకు ఇదే నిదర్శనమని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక చర్చలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా పలు రంగాల్లో వాణిజ్యం జరిపేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు ఏపిఇబిడి తతార్‌స్తాన్ రిపబ్లిక్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఒప్పందాలను కుదుర్చుకుంది. ఐఎంఏపిజి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో తతార్‌స్తాన్ రిపబ్లిక్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాణిజ్యం చేసేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు ఈ సందర్భంగా ఒప్పందాలు కుదుర్చుకుంది.

ఏపీ ఎకనామికల్ డవలప్‌మెంట్ బోర్డ్ సిఇఓ జె. కృష్ణ కిషోర్ , సిఐఐ ఏపీ స్టేట్ డైరెక్టర్ ఆర్‌విఎస్ రుద్రరాజు, తతార్‌స్తాన్ రిపబ్లిక్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ అల్బర్ట్ కరీమోవ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## విదేశీ గడ్డపై ప్రధానిని నిందిస్తారా..!

విజయవాడ: నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ప్రభుత్వం చేసిన సాయంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు భాజపా రాష్ట్ర నాయకత్వం నడుం బిగించింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వస్తున్న విమర్శలను తిప్పికొడుతూనే కేంద్రం నుంచి అందిన సాయమెంతో ప్రజలకు తెలియజెప్పాలన్న ఆలోచనతో రాష్ట్రానికి కేంద్ర సహకారం అనే పేరుతో ఓ బుక్‌లెట్‌ను భాజపా విడుదల చేసింది. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు విజయవాడలో ఈ బుక్‌లెట్‌ను విడుదల చేశారు.

ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలనే బుక్‌లెట్ విడుదల చేశాం. ఈ నాలుగేళ్లలో రాష్ట్రానికి కేంద్రం ఏం చేసిందో బుక్‌లెట్ రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆరోపణలకు దీనిలో సమాధానం ఇచ్చాం. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టి కోసమే ప్రత్యేక హోదా ఇస్తామన్నాం. హోదా సాధ్యం కాదని ప్రత్యేక నిధుల మంజూరుకు కేంద్రం అంగీకరించింది. హోదాతో ఐదేళ్లలో రూ.15వేల కోట్ల వరకు లబ్ధి చేకూరేది. ప్యాకేజీ రూపంలో అంతకంటే ఎక్కువ ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందన్నారు.

## అవినీతి జరగలేదని నిరూపిస్తే.. రాజీనామాకు సిద్ధమే..

- పట్టి సీమలో అవినీతి జరిగింది
- ఫోటోషూట్ కోసమే పార్లమెంటుకు మొక్కిన సీఎం
- భారత ప్రధానిపై విమర్శలు సిగ్గుచేటు
- విశాఖ బీజేపీ ఎమ్మెల్సీ విష్ణు కుమార్ రాజు



అమరావతి: పట్టిసీమలో అవినీతి జరిగింది.. జరగలేదంటే ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వేసే ఏ శిక్ష కైనా తాను సిద్ధమంటూ బీజేపీ ఎమ్మెల్సీ విష్ణు కుమార్ రాజు సవాల్ విసిరారు. ఆయన విలేకరులతో? మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వానికి దమ్ముంటే పట్టిసీమపై విచారణ జరిపించాలన్నారు. రాష్ట్రం అవినీతిలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫొటోషూట్ కోసమే సీఎం పార్లమెంటు మెట్లకు మొక్కారని ఎద్దేవా చేశారు. రోజూ ఇసుక కుంభకోణంలో కోట్లు కొల్ల గొడుతున్నారని, పట్టిసీమ, ఇసుక కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 'సింగపూర్‌లో సీఎం చంద్రబాబు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ఇది భారత దేశ ప్రజలను అవమానించడమే. సీఎం 40 సంవత్సరాల అనుభవం ఏమైంది. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని మంత్రి గంటా శ్రీనివాస రావు బీజేపీకి వ్యతిరేకంగా ఉపాధ్యాయులతో ఉద్యమానికి ఆదేశాలు జారీ చేస్తున్నారు' అని విష్ణు కుమార్ వ్యాఖ్యానించారు.

# మానవ మృగాళ్లు..

- చిన్నారులపై లైంగిక దాడులా!?
- దోషులను వెంటనే శిక్షించాలి
- ఇది చాలా సిగ్గుచేటు
- ప్రధానిపై ధ్వజమెత్తిన రాహుల్



దిల్లీ: కథువా, ఉన్నావ్ అత్యాచార ఘటనలపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీపై కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ మరోసారి ధ్వజమెత్తారు. చిన్నారులపై లైంగిక దాడులు సిగ్గుచేటని.. ఈ కేసుల్లో దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. 2016లో దేశవ్యాప్తంగా బాలికలపై 19,675 అత్యాచార ఘటనలు నమోదయ్యాయి. ఇది చాలా సిగ్గుచేటు. మన పుత్రికలకు న్యాయం చేయాలని ప్రధాని మోదీ నిజంగా భావిస్తే ఈ కేసులపై విచారణ వేగవంతం చేయాలి. దోషులను వెంటనే శిక్షించాలి అని రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. జమ్ముకశ్మీర్‌లోని కథువాలో 8ఏళ్ల చిన్నారిపై అతి దారుణంగా అత్యాచారం, హత్య ఘటనతో యావత్ భారతం చలించిపోయింది. ఈ ఘటనలో దోషులను ఉరితీయాలంటూ పలు చోట్ల నిరసనలు, ఆందోళనలు చేపడుతున్నారు. గత వారం రాహుల్‌గాంధీ కూడా బాధితులకు అండగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ ఘటనలపై ప్రధాని మోదీ మౌనం వీడాలంటూ డిమాండ్ చేశారు.

కాగా.. ఈ ఘటనపై ప్రధాని మోదీ కూడా స్పందించారు. కథువా, ఉన్నావ్ ఘటనల్లో నిందితులెవరైనా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మోదీ అన్నారు. మన పుత్రికలకు తప్పకుండా న్యాయం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.



ఏపీకి ప్రత్యేక హెూదా ప్రకటించాలని కోరుతూ విశాఖ నగరంలో వామపక్షాలు నిర్వహించిన బంద్‌లో భాగంగా వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డితో పాల్గొన్న విశాఖ వైకాపా నేతలు

# హోదా మా హక్కు

**నినదించిన అఖిలపక్ష నేతలు**

**బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలు**







విశాఖపట్నం: వైకాపా వార్డు అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్ ఆధ్యరంలో సీతమ్మధార ఎ.పి ఈ.పి.డి.సి.ల్ దగ్గర బైఠాయించి ప్రత్యేక హోదా నినాదాలు చేశారు . ఈ కార్యక్రములోలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, సనపల చంద్రమౌళి , శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా సనపల చంద్ర మౌళి మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని, బంద్‌కు సహకరించిన అందరకూ కృతజ్ఞతలు తెలియజేసారు. సిటీ ప్రచార కమిటీ అద్యక్షడు బర్కత్ అలీ, పార్టీ యువజన కార్యదర్శి అల్లా శివ గణేష్ అమ్మాజీ, శశికళ , సేనాపతి అప్పారావు , చిన్న జానకిరం తదితరులు పాల్గొన్నారు




### ప్రత్యేక హోదా కోసం అఖిలపక్షం దీక్షలు

అఖిలపక్ష పార్టీలైన సిపిఐ ,సిపిఎం , వైకాపా, జనసేన నిర్వహించిన బంద్ 41వ వార్డు ఊర్వశి దగ్గర నిర్వహించిన బంద్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోది విధానాలకు వ్యతిరేకముగా మానవహారం నిర్వహించి మోది శవ యాత్ర నిర్వహించారు. స్వచ్ఛందముగా ప్రభుత్వ కార్యాలయాలను మరియు బ్యాంకులను మూసి వేయించారు . శవయాత్ర కోసం వైకాపా వాళ్ళకు మద్దతుగా డప్పు మేళాలతో ఈ బంద్‌లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి ,శ్రీ సనపల చంద్రమౌళి, శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్ పాల్గొన్నారు . ఈ సందర్భముగా సనపల చంద్ర మౌళి మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఇక ఉద్యమాలు తీవ్రతరం చేస్తామన్నారు, హోదా వచ్చేవరకు సమైక్య పోరు సాగిద్దామని అన్నారు .ఈ కార్యక్రములో 41 వ వార్డు అధ్యక్షుడు చల్ల ఈశ్వరావు, వైకాపా యువజన కార్యదర్శి అల్లా శివ గణేష్ , మాజీ కార్పొరేటర్ సేనాపతి అప్పారావు, సిపిఎం నగర కార్యదర్శి పద్మ, 36 వ వార్డు సిపిఎం పార్టీ మాజీ అధ్యక్షుడు బొత్తా ఈశ్వరమ్మ, చెంగల నాగరాజు .గోపి గంగరాజు తదీతరులు పాల్గొన్నారు

### బంద్‌కు సహకరించిన అందరకూ కృతజ్ఞతలు

ప్రత్యేక హోదా కోసం బంద్ 39వ వార్డులో మురళినగర్ బ్యాంకు వీధిలో వైకాపా బంద్ నిర్వహించారు. మాధవధార ఉడా కాలోనీలో రవాణా కార్యాలయం వద్ద బైఠాయించి ప్రత్యేక హోదా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్తలు సత్తి రామకృష్ణారెడ్డి, నపల చంద్రమౌళి, శ్రీమతి పసుపులేటి ఉషా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా సనపల చంద్ర మౌళి మాట్లాడుతూ ఎపి కి ప్రత్యేక హోదా ఇవ్వాలని బంద్‌కు సహకరించిన అందరకు కృతగ్ణతలు తెలియజేసారు.

స్టేట్ యస్.సి సెల్ జనరల్ అధ్యక్షుడు రొయ్య వెంకటరమణ. 39వ వార్డు యస్.సి సెల్ అధ్యక్షుడు తాటి పూడి వెంకటకనకరాజు, 12 వ వార్డు అధ్యక్షుడు సమయం హేమంత్ కుమార్, వైకాపా యువజన కార్యదర్శీ అల్లా శివ గణేష్ ,39 వ వార్డ్ మహిళా అద్యక్షురాలు శ్రీమతి పప్పల సునీత ,మాజీ యు.టి.ఎఫ్ అధ్యక్షలు పైడి కృష్ణారావు , మైనారిటీ కమిటీ అధ్యక్షురాలు కొండపల్లి చిట్టి తల్లి (సోనీ) దమయంతి. సరస్వతి పైడి ప్రతాప్, పైడి శ్రీనువాసరావు .బి తిరుమలరావు దమయంతి .సిపిఐ కార్యకర్తలు తదీతరులు పాల్గొన్నారు




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com